KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు : 16

## గోదావరి డెల్టాలో ప్రభుత్వ ధాన్యం

## సేకరణ ఆలస్యం..

# రైతుల పాలిట శాపం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** తూర్పు గోదావరి జిల్లాలో ఇప్పటికే 50 శాతం పైగా రబీ వరి కోతలు పూర్తి అయినట్లు అధికారులే ప్రకటించారు. కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మాసూల్లు మొదలయినవి. కోనసీమ జిల్లాలో మాత్రం కొంత ఆలస్యంగా మొదలవుతాయి. మాసూల్లు మొదలయ్యే సమయానికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి. లేకపోతే రైతులు మధ్య వ్యాపారుల చేతిలో నష్ట పోతారు. రైతు దగ్గర మధ్య వ్యాపారి ఎంఎస్పీ కంటే తక్కువకు కొని మిల్లుకు పంపిస్తాడు.. కొనుగోలు కేంద్రం పనిచేసిన తరువాత అదే రైతు పేరుతో తక్కువ ధరకు కొన్న దమాషా ప్రకారం ధాన్యం తగ్గించి కొనుగోలు కేంద్రం ద్వారా అదే రైతు పేరుతో ప్రభుత్వానికి డేటాలో ఎంటర్ చేయిస్తాడు..ఇక్కడ ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకారం చెల్లెస్తుంది.. కానీ రైతుకు ఎంఎస్పీ చేరదు.

మెట్ట ప్రాంతంలో ముమ్మరంగా మాసూలు జరుగుతున్న సమయం.. కానీ గోదావరి డెల్టాలో రబీ ధాన్యం సేకరణలో ఆలస్యం రైతులు నష్టపోతున్న పరిస్థితి.

గోదావరి డెల్టా ప్రాంతంలో రబీ సీజన్‌కు చెందిన ధాన్యం కోతలు కొన్ని ప్రాంతాలలో వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రబీలో 23 లక్షల టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ ధాన్యం సేకరణ కేంద్రాలు చాలా చోట్ల ప్రారంభం కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సాగు పెరిగి ఉత్పత్తి 65 లక్షల టన్నులకు పెరుగుతున్నట్లు ప్రభుత్వ ముందస్తు అంచనా ప్రకారం తెలుస్తోంది. దీనికి అనుగుణంగా సేకరణ జరగక పోతే రైతులు పెద్ద ఎత్తున నష్ట పోతారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ప్రొక్యూర్మెంట్ సెంటర్లు ప్రారంభించామని చెబుతున్నప్పటికీ, ప్రాక్టికల్‌గా చాలా కేంద్రాల్లో కొనుగోలు జరగడం లేదు. ముఖ్యంగా సైట్ లు ఓపెన్ కావటం లేదని, ధాన్యంలో తేమ శాతం అనే కారణంతో రైతులు సెంటర్ల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ పరిస్థితుల్లో రైతులు ప్రభుత్వ కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) పొందలేకపోతున్నారు. ఎంఎస్పీ ప్రకారం క్వింటాల్‌కు రావాల్సిన ధర రూ.2369లు లేదా రూ.2389ల కి బదులుగా.. మార్కెట్లో ప్రస్తుతం రైతులు రూ.350ల నుండి రూ.400ల వరకు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితిలో ఉన్నామని రైతులు చెబుతున్నారు. కొన్నిచోట్ల అయితే మధ్యవర్తులు, మిల్లర్లు ఇంకా తక్కువ ధరలు అడుగుతన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలు గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఎండబెట్టుకోవాల్సి వస్తోంది. తేమ తగ్గిన తర్వాతే సెంటర్లు కొనుగోలు చేస్తామని చెబుతున్నందున, ఇది మరింత ఆలస్యానికి దారితీస్తోంది. ఫలితంగా రైతులపై అదనపు ఖర్చులు, శ్రమ పెరుగుతున్నాయి.

ప్రస్తుతం హార్వెస్టింగ్ ముమ్మరంగా మొదలవుతున్న సమయంలో, సరైన సమయంలో సేకరణ జరగకపోతే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సిన ప్రమాదం ఉంది. ఇప్పటికే నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రైతులు పుట్టికి రూ.2000ల నుండి రూ.2500 లు నష్ట పోయినట్లు వాపోతున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే అన్ని ప్రొక్యూర్మెంట్ సెంటర్లను పూర్తి స్థాయిలో ప్రారంభించి పనిచేయించేలా చర్యలు తీసుకోవాలి.

**తేమ పరిమితుల్లో సడలింపు ఇవ్వాలి..**

ప్రభుత్వం ఎంఎస్పీ చెల్లెస్తున్నా అది రైతులకు దక్కేలా చర్యలు ఉండాలి. ఎంతో కష్ట పడి



పంట పండించి తనకు ధర్మ బద్దంగా దక్కవలసిన కనీస మద్దతు ధర దక్కకుండా రైతు నష్టపోవడం అమానుషం. రైతులకు ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ నాగిరెడ్డి కోరుతున్నారు.

**రాష్ట్రవ్యాప్త పరిస్థితి ఇది..**

రెండవ ముందస్తు అంచనాల ప్రకారం రాష్ట్రంలో రబీ పంట సాగు 7.33 లక్షల హెక్టార్లలో సరాసరి దిగుబడి 7078 కేజీలు.. అంటే మొత్తం ఉత్పత్తి 54.3 లక్షల టన్నులు. కానీ రాష్ట్రంలో వాస్తవంగా జరిగిన సాగు 9.19 లక్షల హెక్టార్లు. దిగుబడి అంచనా 7078 కేజీలకు లెక్కించినా ఈ సంవత్సరం రబీ ధాన్యం ఉత్పత్తి 65 లక్షల టన్నులు.

**జిల్లాల వారీగా జరిగిన సాగును బట్టి..**

రెండవ ముందస్తు దిగుబడి అంచనా ప్రకారం ఉత్పత్తి లెక్కిస్తే కాకినాడ జిల్లా 5.32 లక్షల టన్నులు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 5.1 లక్షల టన్నులు, తూర్పు గోదావరి 4.84 లక్షల టన్నులు, పశ్చిమ గోదావరి 6.66 లక్షల టన్నులు, ఏలూరు 2.88 లక్షల టన్నులు, పల్నాడు 3.17 లక్షల టన్నులు, నెల్లూరు 11.13 లక్షల టన్నులు, తిరుపతి 8.15 లక్షల టన్నులు, నంద్యాల 5.32 లక్షల టన్నులు, కడప 1.65 లక్షల టన్నులు ఉత్పత్తి వస్తుంది. కానీ క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిలో కొన్ని ప్రాంతాలలో ఈ దిగుబడి మరింత పెరిగి ఉత్పత్తి కూడా పెరిగే అవకాశం. తదనుగుణంగా ఆయా జిల్లాల్లో సేకరణ కూడా పెరగాలి.

---



## నేడు నార్ని కేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** నార్ని కేదారేశ్వరుడు పేరు వినగానే రాజమండ్రి పరిసర ప్రాంతాల సంగీత నృత్య కళాకారుల జాబితాలో అత్యున్నతమైన స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి గుర్తొస్తారు. ఆయనపై రూపొందించిన ప్రత్యేక సంచిక పుస్తకాన్ని నేటి (ఆదివారం) ఉదయం10గంటలకు స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఆవిష్కరిస్తున్నట్లు రాకా సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కంటే వీరన్న చౌదరి, ప్రధాన కార్యదర్శి - మిగతా వార్త 2లో

## ఫూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### -ఫూలేకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడి తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువత మహాత్మా జ్యోతి రావు ఫూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలన్నారు. ఫూలే ఆశయ సాధనకు అందరం కట్టుబడి ఉండి ముందుకు నడవాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎల్ చెంచి రెడ్డి, డీఎస్పీ (ఏఆర్) టీవీఆర్కే కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు ఫూలే జీవితం స్ఫూర్తిదాయకం

### - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

మిగతా 2





## విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం

### - జ్యోతిరావ్ ఫూలేకు ఘన నివాళులర్పించిన అధికార, అనధికార ప్రముఖులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** తూర్పు గోదావరి జిల్లాలో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గోదావరి గట్టు విద్యుత్తు సంస్థ కార్యాలయం వద్ద శనివారం మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, మహిళలు - మిగతా వార్త 2లో



## నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో

# జ్యోతిరావు ఫూలే జయంతి

నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 11. సామాజిక విప్లవ స్ఫూర్తి దాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎ. దుర్గేష్ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నార్ని కేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

- మొదటి పేజీ తరువాయి జీవీ రమణ, కోశాధికారి సూరపురెడ్డి తాతారావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ , రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితర అధికార, అనధికార ప్రముఖులతో నార్ని కేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక కళాకారులచే సంగీత నృత్య సంగీత కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా నార్ని కేదారేశ్వరుడు గురించి ప్రస్తావిస్తూ.. ఆ రోజుల్లో ఈయన చేసినంత కళా సాంస్కృతిక సేవ ఎవరూ తలపెట్టలేదని మాత్రం చెప్పగలం అన్నారు. అనునిత్యం కళా సేవకే అంకితమై ఎంతోమంది కవులను, కళాకారులను అక్కున చేర్చుకుని కళా సేవకు ఎనలేని సేవ చేశారని తెలిపారు. ఉదాహరణకు 1971 నాడు రాజమహేంద్రవరం నడిబొడ్డున ఉన్న దేవి చౌక్ ఉన్న ప్రాంతంలో తన సొంత ఖర్చులతో విజయ శంకర సంగీత కళాశాల ఏర్పాటుచేసి దాదాపు ఆరు సంవత్సరాలు ఆ కళాశాలకు జవసత్వాలు నింపి, తదనంతరం నాటి ప్రభుత్వ మంత్రి భాట్టం శ్రీరామమూర్తి ఆశీస్సులతో ఆ సంగీత కళాశాలను ప్రభుత్వ పరం చేసి, రూ.25 వేలు విరాళంతో పాటు సిబ్బందిని, సంగీత పరికరాలను అందించారు. అంతేకాదు నేడు శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం లోని వేదిక నిర్మాణం ఆయన చలవే. కళలపై ఆసక్తి నాటక సంగీత నృత్య ప్రదర్శనలు నిర్వహించు కోవడానికి 1977లో మొట్ట మొదటిగా రూ 25 వేలు విరాళంగా అందజేసిన ఘనత నార్ని కేదారేశ్వరుడుదేనని వివరించారు. నార్ని కేదారేశ్వరుడు గురించి ఎంత చెప్పినా తక్కువవుతుందని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సేవా కార్యక్రమాలలోనూ సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ రాజమండ్రికి ఒక ఉన్నతమైన స్థానాన్ని ఏర్పరిచిన మహోన్నత వ్యక్తి అని వారు పేర్కొన్నారు. కేదారేశ్వరుడు మన ముందు లేకపోయినా వారు చేసిన సాంస్కృతిక సేవలను గుర్తు చేసుకోవడానికి ఆయన జీవిత విశేషాలతో పాటు కళా సేవలు చేసిన విషయాలను ప్రముఖుల ద్వారా విషయాలు తెలుసుకుని రూపొందించిన పుస్తకాన్ని ఆదివారం ఉదయం శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో ఆవిష్కరిస్తున్నట్లు వివరించారు. కావున రసజ్ఞులైన కళాకారులు, కళాభిమానులు, పురజనులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం

**- పూలే సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు..**

**- తొర్రేడులో ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయమని, భారత ప్రథమ సామాజిక తత్వవేత్త అని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం రూరల్ మండలం తొర్రేడు గ్రామంలో ఎన్టీఆర్ నగర్ లో జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, వారి సేవలు స్మరించుకున్నారు. అనంతరం రూ. 2.67 కోట్లతో రెండు ఓహెచ్ఆర్ వాటర్ ట్యాంకులు నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని, కుల వ్యవస్థను నిర్మూలన చేస్తూ, మహిళోద్ధారణకు కృషి చేసిన ఏకైక వ్యక్తి పూలే అని, విద్యా వ్యవస్థకు నాంది పలికి, అందరికీ విద్యాబోధన అందాలని కృషి చేసిన వ్యక్తి జ్యోతిబా పూలే అని గోరంట్ల తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఈ ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల వ్యవస్థలన్నీ నాశనమయ్యాయన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా, ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రజలను దగా చేసిందని అన్నారు. ఎన్టీఆర్ నగర్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించాల్సి ఉందని, వాటిలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే ఉన్న రెండు బోర్లతో పాటు మరియొక రెండు బోర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే జల జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన రూ.2.67 కోట్లతో రెండు వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని తెలిపారు. జల జీవన మిషన్ పథకం ద్వారా ధవలేశ్వరం వద్ద రూ.200 కోట్లతో శుద్ధిచేసిన గోదావరి మంచినీటి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభం అవుతున్నాయన్నారు. ఈ ప్రాంతానికి కూడా శుద్ధి చేసిన గోదావరి మంచినీటిని ఉచితంగా ప్రతి ఇంటికి అందిస్తామని తెలిపారు. కాలనీలో ప్రధాన రహదారి నిర్మించేందుకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని, రాబోయే రెండు సంవత్సరాలలో కాలనీలో మొత్తం రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గోరంట్ల హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక మహిళలతో కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుకూరి కిషోర్, నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, అడ్డాల శ్రీను, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, సొసైటీ సీఈఓ కొడవలి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దుకూరి లక్ష్మణ్, సుంకవల్లి చిన్నారి, మద్దూకూరి నరసింహ రావు, ఉండవల్లి బంగార్రాజు, దండమూడి రఘుబాబు, పోలిన సూరిబాబు, గెడ సత్యనారాయణ, దాసరి గురుప్రసాద్, మొగలపు శ్రీనివాస్, బిజెపి నాయకులు రామారావు, పాలడుగుల గాంధీ, యువగళం టీం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం



- మొదటి పేజీ తరువాయి

విద్యావంతులు అయితే కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిస్తూ జ్యోతి వెలిగించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ ఫూలే అని కొనియాడారు. రెండు శతాబ్దాల క్రితమే విద్యా విస్తరణపై దృష్టిపెట్టి కృషి చేసిన ఆయన దూరదృష్టి విశేషమని అన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగాలు, ఉన్నత పదవులు, రాజకీయ రంగాల్లో ముందంజలో ఉన్నారని, ఆడ పిల్లలను మగబిడ్డలతో సమానంగా చదివించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల ఆస్తి హక్కుల కల్పనలో నందమూరి తారక రామారావు చేసిన కృషి, స్థానిక సంస్థల్లో మహిళలకు సమాన భాగస్వామ్యం, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల దిశగా తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు. మహాత్మా జ్యోతిరావ్ ఫూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు సమాజ అభివృద్ధి కోసం విద్యా వ్యాప్తిపై దృష్టి సారించారని, వారు సదా స్మరణీయులని అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఫూలే వంటి మహనీయులు నవ సమాజ నిర్మాణం, స్త్రీ విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిత్వాలు అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం వ్యక్తిగత జీవితాన్ని అంకితం చేసిన నాయకులను గుర్తించి, వారి ఆలోచనలను సమాజంలో విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.వెనుకబడిన వర్గాలకు చెందిన మొల్ల, గర్గే బాబా వంటి మహనీయుల సేవలను గుర్తించి వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకురావడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక, వివిధ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు ఫూలే జీవితం

# స్ఫూర్తిదాయకం - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు/నూజివీడు, ఏప్రియల్ 11 (మనసులో మాట)..** నూజివీడు మండలం యనమదల గ్రామంలో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి ఉత్సవాల్లో భాగంగా చిత్రపటానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. రెండు శతాబ్దాలు తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామంటే ఆయన ఎంత గొప్పతనం మనమంతా తెలుసుకోవచ్చునని అన్నారు. జ్యోతిరావు ఫూలే స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు నడవాలని సూచించారు. వెనుకబడిన వర్గాలు విద్యకోసం, మానవ హక్కులు కోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే అలుపుఎరగని పోరాడారని తెలిపారు. అత్యంత వెనుకబడిన కులాలు వారికి అభివృద్ధి, సంక్షేమ కోసం ఫూలే ఎంతగానో కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ఉన్న మహానాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి ఫూలే అన్నారు. మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్న సమయంలో తన భార్యకు ముందుగా విద్యను అందించి ఆమె ద్వారా మహిళలు విద్యావ్యాప్తికి ఎన్నో సంస్థలు స్థాపించిన గొప్ప వ్యక్తి అన్నారు. బడుగుబలహీన వర్గాలు అభ్యున్నతికి సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువచ్చి ప్రజలు కోసం

తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప యోధుడు అన్నారు. సమాజంలో అసమానతలు తొలగడానికి పూలే ఎంతో శ్రమించారని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అసమానతలు తొలగించేందుకు, సమాజంలో అందరూ సమానంగా జీవించే విధంగా కృషిచేస్తుందని తెలిపారు.



### వైసీపీ కార్యాలయంలో

# పూలే జయంతి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమ సమాజ స్థాపనకు ఆహర్నిశలు బడుగు జనం కోసం పోరాడిన దిశాలి, సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గల వారి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, భరతమాత ముద్దుబిడ్డ, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిభా పూలే అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేలంగి సత్యనారాయణ, పిడింగోయ్య గ్రామ అధ్యక్షుడు వేముల ఏసుబాబు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చాప రాజా, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చోల్లంగి సత్యగిరి, ఓదూరి రామకృష్ణ, పరిమళ నాని, వాసంశెట్టి నాగ సూర్య శ్రీనివాస్, దాసరి ధర్మ, మేడిశెట్టి కిరణ్, కల్లూరి చైతు, దొడ్డి సతీష్ కుమార్, రీసు సతీష్ కేతా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడు పూలే

**199వ జయంతి సందర్భంగా రావులపాలెంలో పూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన, వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి**




**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 11..** సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు,మహనీయుడు జ్యోతిరావు పూలే, 199వ జయంతి సందర్భంగా రావులపాలెం వైసిపి క్యాంపు కార్యాలయం లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని కొనియాడారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, అణగారిన వర్గాలకు విద్య అందించాలని కృషి చేసిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న కుల వివక్ష, అన్యాయాలపై గళమెత్తి పోరాడి సమాన హక్కుల కోసం ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని మహాత్మునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కరీనాగిరెడ్డి, సఖినేటి వాకులరాజు, ముని రెడ్డి, బొక్క విజయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే

**- రావులపాలెంలో మహాత్మా జ్యోతిరావు పూలే భవన్ నిర్మాణం సాకారం చేసుకుందాం**

**- పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 11..** ఆధునిక భారతదేశంలోని సంఘ సంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం లో శనివారం పూలే జయంతి ఉత్సవాల్లో ఆయన ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా, ఉందన్నారు. మహాత్మా గాంధీ కంటే ముందే సమాజంలో సంస్కరణల కోసం, అంటరానితనం నివారణ కోసం, సామాజిక న్యాయం , రాజకీయ అధికారం, కుల, మత, లింగ మొదలైన సామాజిక వివక్షతలపై, రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడు అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే అనేకమంది సంఘసంస్కర్తలు ఈ సమాజ ఉద్ధరణకు ముందుకు వచ్చారన్నారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఆనాడే బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవ చేశారన్నారు. సమాజంలో ఉన్న వివక్షత తొలగించి, విద్యా వ్యాప్తి కోసం ఆ మహనీయులు చేసిన పోరాటం అనన్య సామాన్యమని, నేడు ఈ సమాజం ముందడుగు వేసిందంటే ఆ మహానుభావుల యొక్క ఆశయాలు, త్యాగాలు, కృషి కారణమన్నారు.

ఏప్రిల్ నెలలో 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్, 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల జయంతులు ఉండటం, మహనీయులు అంతా ఒక నెలలోనే జన్మించడం జరిగిందన్నారు.పూలే తన ఆరోగ్యం సహకరించకపోయినా, సంకల్పంతో, పట్టుదలతో రైతు సమస్యలపై గులాంగిరీ వంటి పుస్తకాలు రచించారని కొనియాడారు. మహిళలు విద్యావంతులు కావాలని, విజ్ఞానంతోటే సమాజం బాగుపడుతుందని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు సామాజిక చైతన్యాన్ని అందించి, విజ్ఞానాన్ని పంచినటువంటి గొప్ప మహనీయమైన వ్యక్తి అని ప్రశంసించారు. తొలిసారిగా డిఎస్ఎస్ స్వామి కాకినాడలో జ్యోతిబాపూలే గొప్పదనం పై సదస్సు ఏర్పాటు చేస్తే అప్పుడు దివంగత బాలయోగి, తాను వెళ్లి ఆ సదస్సులో పాల్గొనడం ద్వారా ఆ మహనీయుని యొక్క గొప్పతనం తెలుసుకున్నామన్నారు. తదుపరి చిరంజీవి ప్రజారాజ్యం స్థాపించినప్పుడు,పూలే గురించి విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. తరువాత ప్రభుత్వాలే ఆ మహనీయుని యొక్క జయంతిని జరుపుతున్నాయని, సమాజంలో సమానత్వం ఉండాలని, అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారం ఉండాలని, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఆయన ద్వి శతాబ్ది జయంతి ఇప్పుడు జరుపుకోవడం ద్వారా వారి అడుగుజాడల్లో మనం నడవాలని కోరుకుంటున్నానన్నారు. పూలే అడుగుజాడల్లోనే ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని, అడుగు వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించారని కొనియాడారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అదే బాటలో కొనసాగుతున్నారన్నారు. జ్యోతిబాపూలే అడుగుజాడల్లో ఎన్డీఏ కూటమి నాయకులు నడుస్తున్నారని, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ లు పూలే ఆశయ సాధన కోసం,ప్రజల అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారన్నారు. రైతులు, మహిళలు,దళితులు, బలహీనవర్గాలు ముందడుగు వేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన అందిస్తున్నాయని జ్యోతిరావు ఆదర్శాలను ముందుకు తీసుకెళుతున్నాయన్నారు. పూలే భవనం కోసం ఎన్నికల ముందు కొత్తపేట నియోజకవర్గ మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సైతం తీసుకెళ్లామని, స్థల సేకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థలాన్ని సమీకరించుకుని, నిధులు తెచ్చుకుని భవనాన్ని నిర్మించుకుందామన్నారు. త్వరలోనే మహాత్మ జ్యోతిరావు పూలే భవన్ రావులపాలెంలో సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలువూరి సతీష్ రాజు, కుడిపూడి పట్టాభి రామారావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మతం మారిన ఎస్సీలు షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు పొందటం

# రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం

**- సుప్రీంకోర్టు తీర్పును సమర్ధిస్తున్న ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికిముక్కుసుబ్బయ్య**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 11 :** సుప్రీంకోర్టు తాజా తీర్పులో క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు ఎస్సీ హూదా రాదు అని ప్రకటించింది, పాత తీర్పుల మార్గంలోనే ఈ తీర్పు ఉంది, క్రైస్తవం ఈ దేశంలోకి ప్రవేశించినప్పటి నుండి, క్రైస్తవ మత ప్రచారకులది ఒకటే వాదన, మా క్రైస్తవంలో సోదర భావం ఉంది,కులాలు లేవు,కులాల అసమానతలు లేవులిఅనేది వారి వాదన, ,షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల జాబితాను ప్రకటిస్తూ "రాష్ట్రపతి ప్రకటన 1950" పేరున భారత రాష్ట్రపతిచే ప్రకటించబడింది దీనిలోని మూడవ క్లాజు ప్రకారం సిక్కులు, హిందువులతో కూడిన హిందువులనే షెడ్యూల్డ్ కులాలుగా పరిగణించారు 1990లో హిందువుల పరిధిలో బౌద్ధులను కూడా చేరుస్తూ రాజ్యాంగ సవరణ చేయబడింది. దీని ఆధారంగానే పలుమార్లు ఉన్నత న్యాయ స్థానాలు నేటి సుప్రీం కోర్టు వలె తీర్పులు ఇచ్చాయని, 1977లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు (ూూ1977,282) 1940 ప్రీవి కౌన్సిల్ తీర్పులో లార్డ్ కింగ్స్ డౌన్, 1986లో సుప్రీంకోర్టు తీర్పు(ూూ1986ూ.జ 733) 1986 లో ఒరిస్సా హైకోర్టు తీర్పు(ూూ 1986 ఒరిస్సా 255) సెప్టెంబర్ 30 1985 సుప్రీంకోర్టు తీర్పు(సుసాయి ఖూ యూనియన్ ఆఫ్ ఇండియా) పంజాబ్ రావ్ ఖూ మేశ్రామ్ (ఎఐఆర్ 1965) రామలింగం ఖూ అబ్రహామ్ (1967 ఎన్ సిసి 24) గుంటూరు మెడికల్ కళాశాల ఖూ మోహనరావు (ూ×= 1970,ూజ 1904) 2005 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గుంటూరు జిల్లాలోని బాపట్ల మున్సిపాలిటీకి దళిత కోటాలో ఎన్నికైన దళిత క్రైస్తవుని ఎన్నిక చెల్లనిరదని ఆ మధ్య కోర్టు తీర్పును ఇవ్వడం గమనార్హం ఉన్నత న్యాయ స్తానాల నుండి వెలువడి తీర్పులు మొత్తం మతం మార్చుకున్న క్రైస్తవులకు ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించడానికి వీలు లేదని క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న వ్యక్తులకు షెడ్యూల్ కులాలలో కేటాయించిన నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి అనార్హుడని తదితర తీర్పులను ఇవ్వడం జరిగింది. క్రైస్తవం అనుసరిస్తున్న ఎస్సీలు వెంటనే తమ ఎస్సీ కుల సర్టిఫికెట్లను వదులుకోవాలని సుబ్బయ్య కోరారు గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ తీర్పులను అమలు చేయలేదు,ఇప్పుడు మోడి ప్రభుత్వం అమలు చేస్తుంది, 1936లో బ్రిటిష్ పార్లమెంటు భారతీయ క్రైస్తవులు ఎవర్ని షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చకుండా చట్టం చేసింది అంటే క్రైస్తవంలో కులాలు లేవు కుల పరమైన అసమానతలు లేవు అంటరానితనం లేదని బ్రిటిష్ పాలకులే, ఆంగ్లేయుల కాలంలో మహాత్మా జ్యోతిరావు పూలే బరోడా మహారాజు రాజా రామ్మోహన్ రాయ్ డాక్టర్ అంబేద్కర్ అనేకమంది సామాజిక సంస్కర్తలు చేసిన కృషి కారణంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఎస్సీ క్రైస్తవులు తోటి ఎస్సి హిందువులను విగ్రహారాధికులంటూ అన్యులంటూ సైతాను లంటూ వీరి పట్ల మరొక రకమైన అస్పృశ్యతను పాటిస్తున్నారు

గత కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం క్రైస్తవులుగా ముస్లింలుగా మతం మార్చుకున్న షెడ్యూల్ కులాల వారిని ఎస్సీలు గానే పరిగణించాలని నిర్ణయించడం జరిగింది. దాని పరిణామం హిందూ దళితుల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారి అభివృద్ధి చెందటం సంగతి అలా ఉంచి విద్యా ,ఉద్యోగాల్లో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ రంగాలలో వారు పూర్తిగా వెనుకబడి పోతారని డాక్టర్ అంబేద్కర్ చేసిన దీర్ఘకాల పోరాట ఫలితం వృధా అవుతుందని ఆయన తెలిపారు.



## పూలేకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహానేత జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన విద్యా రంగంలో తీసుకొచ్చిన మార్పులు సమాజానికి దిశానిర్దేశం చేశాయన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు ఆయన చేసిన కృషి చారిత్రాత్మకమని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నేతలు పూలే ఆశయాలను విస్తృతంగా వివరించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ వేడుకలు సాదాసీదాగా కాకుండా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగా, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సిందియా రాణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారదా, బీ సుబ్రహ్మణ్యం, సాక పుల్లారావు, వై వీర భద్రరావు, కే సూరిబాబు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** ఆధునిక భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కొనియాడారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా స్థానిక హై స్కూల్ వద్దగల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. మహాత్మా గాంధీ కంటే ముందే సమాజంలో సంస్కరణల కోసం, అంటరానితనం నివారణ కోసం, సామాజిక న్యాయం కోసం, రాజకీయ అధికారం కోసం,కుల, మత, లింగ మొదలైన సామాజిక వివక్షతలపై, రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే అనేకమంది సంఘసంస్కర్తలు ఈ సమాజ ఉద్ధరణకు ముందుకు వచ్చారన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఆనాడే బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవ చేశారన్నారు. సమాజంలో ఉన్న వివక్షత తొలగించి, విద్యా వ్యాప్తి కోసం ఆ మహనీయులు చేసిన పోరాటం అనన్య సామాన్యమన్నారు. నేడు ఈ సమాజం ఇంత ముందడుగు వేసిందంటే ఆ మహానుభావుల యొక్క ఆశయాలు, త్యాగాలు, కృషి కారణమన్నారు.

## కొత్తపేట లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 11..** బిజెపి ఓబిసి మోర్చ జిల్లా నాయకులు ఇళ్ల పల్లంశెట్టి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి గా బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడుతూ పూలే కులరహిత సమాజం, బుడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశారని మహిళోద్ధారణకు కృషి చేశారని, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారన్నారు . వారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి వెనుకబడిన తరగతులకు చెందిన నరేంద్ర మోడీ ని దేశ ప్రధానిగా చేసిందన్నారు . నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు అనేక సంక్షేమ పథకాలతో పాటూ చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించింది, ఆ మహనీయుని అడుగు జాడల్లో నడుచుకునే నిస్వార్ధ నాయకులనే ప్రజలు ఎన్నుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగు పాటి శ్రీనివాస్, రాష్ట్ర యువ మోర్చా నాయకులు పాలూరి జయ ప్రకాష్ నారాయణ,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోటిపల్లి దామోదర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలాటి మాధవ స్వామి, సబ్బవరపు సత్యనారాయణ,బిజెపి యువమోర్చ మండల అధ్యక్షుడు వలపుశెట్టి కిరణ్ , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ, గణపతి విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ


**- హాజరై హోమంలో పాల్గొన్న జ్యోతుల నవీన్**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 11** స్థానిక గోకవరం రోడ్ లోని నూతన షిరిడి సాయి ఆలయంలో ఈనెల 12వ తేదీన నిర్వహించే షిరిడి సాయినాథ్, దత్తాత్రేయ స్వామి, గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి శనివారం జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు విజయలక్ష్మి దంపతులు విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం హోమం నిర్వహించారు. నూతన విగ్రహాలకు క్షీరాభిషేకం, జలాభిషేకం, ధాన్యాది షేకం నిర్వహించి మండపారాధన కార్యక్రమం నిర్వహించారు. రేపు ఉదయం ఈ విగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి హాజరవుతారని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. రేపు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఈ ఆలయం వద్ద నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల భాస్కరరావు, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి, తోట రవి, జాస్తి వసంత్, తూము కుమార్, చదరం చంటిబాబు, వేములకొండ జోగారావు, పీలా మహేష్, ముండ్రు ఎర్రబాబు, కుర్ల చినబాబు, తవటం నాగేశ్వరరావు, కాళ్ళ వెంకటేష్, కాపు సంఘం అధ్యక్షులు మీసాల చినబాబు, జీను పెద్ద రాంబాబు, తోలేటి సూర్యనారాయణ, నలమాటి ఆనంద్, కొండ్రోతు శ్రీను, మండపాక చిన్న, వైజాగ్ నాని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యువత జ్యోతిరావుపూలే ఆశయాలను స్ఫూర్తి గా తీసుకోవాలి





**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 11:** యువత జ్యోతిరావుపూలే ఆశయాలను స్ఫూర్తి గా తీసుకుని, ఉన్నత చదువులతో సమాజ అభివృద్ధిలో భాగస్వాము లు కావాలని విద్య, సమానత్వం సామాజిక న్యాయం ప్రాతిపదికన కోనసీమ జిల్లాను ఆదర్శంగా నిలబెట్టాలని కలెక్టరేట్ పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వర రావు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు మహాత్మ జ్యోతి రావు పూలే ద్విశత (200) జయంతి వేడుకల ను అధికారికంగా ఆయన చిత్రపటానికి పూలమలలు అలంకరించి పుష్పగుచ్ఛా లతో ఘనంగా నివాళుల ర్పించారు. జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించే ప్రతి ఒక్కరికీ మ హాత్మ జ్యోతిరావు పూలే జయంతి శు భాకాంక్షలు తెలిపారు. స్త్రీ పురుష సమానత్వం సాధించాలని తపనతో తనభార్య సావిత్రిబాయి పూలేను వి ద్యావంతురాలిని చేసి, తొలి మహిళా ఉపాధ్యా యురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే నన్నారు. స్త్రీల హక్కుల కోసం ఆయ న చేసిన పోరాటం నేటికీ మనందరికీఆదర్శమన్నారు. సత్యశోధక సమాజ్ ద్వారా అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం సామాజిక న్యాయం కోసం ఆయన కలలుకన్నార న్నారు. ఆ ఆశయాలను నిజం చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయభాస్కర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశంలో మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు మహారాష్ట్రలో జన్మించిన ఆయన, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సత్యశోధక్ సమాజ్ స్థాపన ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించార న్నారు అంటరానితనం, స్త్రీల హక్కులు, మరియు కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. గులాంగిరి(బానిసత్వం) వంటి రచనల ద్వారా కుల వ్యవస్థపై తీవ్రంగా పోరాడా రన్నారు. ఆయన సామాజి క సేవలకుగుర్తింపుగా 1888లో ఆయనకు మహాత్మా అనే బిరుదు లభించింద న్నారు. అనంతరం బీసీ వెల్ఫేర్ ఆఫీ సర్ పి జ్యోతిలక్ష్మి దేవి మాట్లాడుతూ స్త్రీలకు అణగారిన వర్గాలకు విద్య సమానత్వం కోసం పోరా డిన ఆధునిక యుగ వైతాళికుడిగా ఆయన నిలిచిపోయారన్నారు అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహి ళోద్ధరణకు కృషి చేసాడన్నారు. సమాజంలో ఉన్న అన్యా యాలు, అసమానతలను తొలగించి సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహి ళా సాధికారత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ప్రారంభించిన విద్యా ఉద్య మం మరియు సామాజిక సంస్కరణలు నేటికీ మన సమాజానికి మార్గదర్శకం గా నిలుస్తున్నాయన్నారు. పేదలు, రైతులు, మహిళ లు మరియు వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంవైనవన్నారు డీసీఎంఎస్ చైర్మన్. పెచ్చేటి చంద్రమౌళి మాట్లాడుతూ పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు విద్యా విలువలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే భారత జాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీ యుడన్నారు పేదలు, బలహీనవర్గాల వారిని చైతన్యపరిచి పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యా వంతులు కావాలని పూలే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో , శెట్టి బలిజి కార్పొరేషన్ సభ్యులు కడలి వెంక టేశ్వర రావు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### రైతు పాదయాత్ర లో పీసీసీ అధ్యక్షురాలు

## షర్మిల వెంట కామన

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 11:** అనంతపురం జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ పాద యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులను వంచిస్తున్న ఈ ప్రభుత్వం పతనం కాక తప్పదని పేర్కొన్నారు. సీపీఐ నిర్వహించిన పాద యాత్ర లో సి పి ఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు, వైస్ చైర్మన్ సింగం రామ కృష్ణా రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## బీసీలకు గుర్తింపు ఇచ్చిందే పూలే

### - మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి



**మండపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** దేశంలో వెనుకబడిన తరగతుల ఉనికి నీ గుర్తింపులోకి తెచ్చింది మహాత్మా జ్యోతి రావు పూలే అని మండపేట మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట లో శనివారం ఆమె అధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావుపులే జయంతి వేడుకులు నిర్వహించారు. మండపేట పట్టణం లో పెద్ద కాలువ దగ్గర కరాచీ సెంటర్లో ఉన్న మహాత్మా జ్యోతి రావుపులే విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బిసి సామాజిక సంక్షేమానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.బిసి ల ఆశయాలు ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఆయన వేసిన బాట లో బిసి లు ఐక్యంగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పోటీ సమాజం లో బిసి యువత కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. విద్య, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపేట పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధర్ , మాజీ కౌన్సిలర్లు మొండి మురళి భవాని , ముక్కా దాలియా, మరిశెట్టి సత్యనారాయణ , షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ ఆలీ ఖాన్ బాబా, బిజెపి నాయకులు కోటిపల్లి సాయి రామ్, గోడవర్తి రామచంద్రరావు , బిసి సంఘం జాతీయ సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లువలస గణపతి,జాతీయ బిసి సంఘాల కార్యదర్శి విరమల్లు శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు, గాలింకి నాగేశ్వరరావు, బీసీ నాయకులు చుక్కల అప్పారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉండ్రసపు అర్జున్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 49 లక్షల ఓఎన్జిసి సిఆర్ సి నిధుల తో

## డొక్కా సీతమ్మ అక్విడెక్టు ఆధునికరణ ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 11:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలంలోని డొక్కా సీతమ్మ ఆక్విడక్ట్‌ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కృషితో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ రూ.49,37,000 ఓఎన్జిసి సిఆర్సి నిధులు మంజూరు చేయించి మరమ్మతుల అనంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీ గన్నవరం ప్రాంతం అభివృద్ధి పథంలో ఒక ముఖ్యమైన మైలురాయని, మనందరికీ ప్రీతిపాత్రమైన డొక్కా సీతమ్మ ఆక్విడక్ట్ రోడ్డు వంతెనకు సంబంధించిన మరమ్మత్తు ఆధునీకరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇవికాకుండా ఓఎన్జిసి సిఆర్సి నిధులు మరో 12.16 లక్షల వ్యయంతో ఈ వంతెనపై సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సోలార్ లైటింగ్ వ్యవస్థ ద్వారా నిత్యం దీపాలు వెలుగులో వంతెనపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ మరమ్మత్తులలో భాగంగా 34 ఎక్స్‌పాంశన్ జాయింట్ల వద్ద ప్రత్యేక ఇనుప కడ్డీలతో కాంక్రీట్ బలోపేతం చేయడం జరిగిందిని పాడైపోయిన వేరింగ్ కోట్‌ను తొలగించి కొత్త కాంక్రీట్ వేయడం ద్వారా వంతెనను మరింత బలంగా మార్చామని ఎమ్మెల్యే తెలిపారు. అదనంగా సుమారు 80 మీటర్ల ఫుట్‌పాత్ బ్లాక్స్ అమర్చడం, రోడ్డు రైలింగ్‌కు కొత్త రంగులు వేయడం, బ్రిడ్జ్ మార్జిన్స్ సరిచేయడం వంటి పనులు పూర్తిచేశామన్నారు. సిగ్నల్ స్టడ్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ వంతెనను మరింత సురక్షితంగా తీర్చిదిద్దామని ఈ వంతెన కేవలం ఒక నిర్మాణం కాదని కొన్ని గ్రామాల మధ్య అనుసంధానం, లంక గ్రామాల రైతుల పంటలకు మార్కెట్‌కు వెళ్లే మార్గం, పిల్లల భవిష్యత్తుకు దారి చూపే మార్గమన్నారు.

మాటలు చెప్పేవారు చాలా మంది ఉంటారని కానీ పని చేసి చూపించే వారు కొద్దిమంది మాత్రమే ఉంటారని ఈ విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. మీరు ఇచ్చిన ఆశీర్వాదం, మీ ఓటు విలువ ఈ రోజు అభివృద్ధిగా మీ ముందుందని మా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ఉంటుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ స్పష్టం చేసారు. ఇక్కడ అభివృద్ధి కోసం సీఎస్ ఆర్ నుండి నిధులను మంజూరు చేసిన ఓఎన్జి సి సంస్థకు, అలాగే సహకరించిన జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర అటవీశాఖ సలహాదారు, ఇరిగేషన్ అధికారులు పంచాయతీరాజ్ ప్రాజెక్టు అధికారులు రాష్ట్ర డైరెక్టర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ ఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు,పిఎసిఎస్ చైర్మన్లు డైరెక్టర్లు, నీటి సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూలే సేవలు ఆదర్శం - ఎమ్మెల్యే వేగుళ్ళ

### శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి....



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 11..** పూలే సేవలు ఈ తరం యువత కు ఆదర్శమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు బండి గోవిందు ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్థానిక పెద్ద కాల్వ వద్ద ఉన్న పూలే విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఈ దేశం ఎప్పటికీ మరువలేదన్నారు. స్త్రీ విద్యకు పునాది వేశారని కొనియాడారు. 1848లో భారతదేశంలోనే మొదటి బాలికల పాఠశాలను పూణేలో భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి ప్రారంభించారనీ చెప్పారు. అప్పట్లో ఆడపిల్లలకు చదువు చెప్పడం మహాపాపం అనుకునే రోజుల్లో ఇది విప్లవమన్నారు. అంటరానితనంపై పోరాటం చేశారని పేర్కొన్నారు. సత్యశోధక సమాజ్ స్థాపించి కులవ్యవస్థను మూఢనమ్మకాలను ఎదిరించారనీ పేర్కొన్నారు. దళితులు, అణగారిన వర్గాలకు గౌరవం దక్కాలని పోరాడారన్నారు.అనాథ బాలలకు ఆశ్రయం ఇచ్చారన్నారు. వితంతువుల పిల్లల కోసం 1854లో బాలహత్య ప్రతిబంధక గృహం పెట్టారన్నారు. సమాజం వెలివేసిన వాళ్లకు అండగా నిలబడ్డారన్నారు. బ్రిటిష్ వాళు ,, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలబడి గులాంగిరి లాంటి పుస్తకాలు రాశారన్నారు.ఆయన భార్య సావిత్రిబాయి పూలే త్యాగం కూడా అంతే గొప్పదన్నారు. పిల్లలకు చదువు చెప్పడానికి వెళ్తుంటే పేడ, రాళ్లు వేసినా వెనక్కి తగ్గలేదన్నారు. అందుకే పూలే దంపతులను సామాజిక విప్లవ పితామహులు అంటారన్నారు. విద్య, సమానత్వం కోసం వారు వేసిన బాటలోనే నడుస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమం లో శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు బండి గోవిందు, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ,సొసైటీ అధ్యక్షుడు కుక్కల రామారావు, శెట్టి బలిజ సంఘం నాయకులు గుత్తుల గోవిందు పిల్లి గణేశ్వరరావు కడియాల శ్రీను నామాల చంద్రరావు పంపన శ్రీను చిట్టూరి గణేష్ కేత వెంకటరమణ పలివేల వెంకన్న కడియాల గోవిందు గెద్దాడ సూరిబాబు గెద్దాడ అన్నవరం కాకి రాము కాకి వీరబాబు కాకి చిన్న చొ ల్లంగి గోవిందు టేకి వెంకటేష్ వనం వెంకటరమణ కట్ట రాజు కట్టా చినరాజు, టిడిపి నాయకులు ఉంగరాల రాంబాబు,తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, బిజెపి సీనియర్ నాయకులు గోడవర్తి రామచంద్రరావు, వాకచర్ల గుప్తా , టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**సామర్లకోట (మనసులో మాట)ఏప్రిల్ 11;** సామర్లకోటలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం కోలాహలంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి కూటమి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సంక్షేమానికి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారని శ్రీకాంత్ తెలిపారు. కూటమి నేతలు అడబాల కుమార్ స్వామి, బలుసు వాసు, మహిళ నేత రామలక్ష్మి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. పూలే వంటి మహనీయుల వల్లే బడుగు బలహీన దళిత సామాజిక వర్గాలకు సమాజంలో ప్రాధాన్యత గుర్తింపు లభించిందని సత్తిబాబు తెలిపారు. స్థానిక నేతలు మండల పరిషత్ అధికారులు కూడా నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆవాల లక్ష్మీనారాయణ, షేపెని సురేష్, చిట్టి మని శ్రీనివాసరావు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు సిబ్బంది కూడా కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వదించి

# బాసటగా నిలవాలి

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి**

**ఏలూరు/నూజివీడు, ఏప్రియల్ 11(మనసులో మాట)..** నూజివీడు మండలం యలమదల గ్రామంలో శనివారం రూ 1.04 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శ్రీకారం చుట్టారు. ఈ గ్రామానికి మొత్తం రూ 5 కోట్లు అభివృద్ధి పనులు చేసామని తెలిపారు. ముందుగా గ్రామస్తులు మంత్రికి పూలదండలు వేసి, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైకాపా జీర్ణించుకోలేకపోతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వలేక వైసిపి హింసను ప్రోత్సహిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాహితం, ప్రశాంత వాతావరణం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాక్షస, నియంతృత్వ పాలనతో విసిగి పోయిన ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా గుణపాఠం నేర్చుకోలేదన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పరిశ్రమలు ఏర్పాటు, ఉపాధి అవకాశాలు కల్పన వంటి లక్ష్యాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో 20 లక్షలు ఉద్యోగాలు యువతీ, యువకులకు కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు కేవలం రూ 15 లకే మూడుపూటలు భోజనాలు పెట్టుకున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్ళు కొనసాగించే బాధ్యత ప్రజలుపై ఉందని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.

## బీసీ మహిళల హాస్టల్ లో పూలే జయంతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** స్థానిక జాంపేటలోని బీసీ మహిళల హాస్టల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరిగాయి. 199వ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ యూత్ ప్రెసిడెంట్ బిల్డర్ చిన్న అధ్వర్యంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు సప్పా ఆదినారాయణ, 6వ వార్డు ఇంచార్జ్ గుడివాడ అప్పారావు, 24వ వార్డు కటకం చిన్న, విలేజ్ వైస్ ప్రెసిడెంట్ ఉండ్రాజవరపు సూర్య, బాబా కాన్ బాయ్, షబీర్ అలీ, దాది గౌరిశంకర్, నగరబోయిన శ్రీనువాసు, రొక్కం వంశీ కుమార్, డొంక సత్యనారాయణ, బుడిద శరత్ కుమార్, గౌరిశంకర్, సతీరాజు, రవిబాబు, నాని, లక్కి శ్రీను, చింటు, బబ్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తెదేపా పునాదికి గ్రామ కమిటీలు కీలకం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 11..** పార్టీ పునాదిని బలోపేతం చేయడంలో గ్రామ కమిటీలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాయణ మూర్తి అన్నారు. శనివారం మండల తెదేపా అధ్యక్షుడు నారాయణమూర్తి ఆధ్వర్యంలో పెనుమళ్ళ , దుగ్గుదుర్రు గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షులుగా చెక్కపల్లి సూర్యనారాయణ , కుడిపూడి అనసూర్య సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి చేర్చడంలో గ్రామ కమిటీలే ప్రధాన వేదికగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పైస్థాయి నాయకత్వానికి తీసుకెళ్లడం ద్వారా పార్టీ ప్రజలకు మరింత చేరువ అవుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పెనుమళ్ళ మరియు దుగ్గుదుర్రు గ్రామాల్లో నియమించబడిన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని నారాయణ మూర్తి పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో ఐక్యతతో పని చేస్తూ, పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల సూరిబాబు సిరిపురం డిసి వేపకాయల నారాయణమూర్తి క్లస్టర్ ఇంచార్జి వనుము వీరబ్రహ్మం మాజీ సహకార సంఘ అధ్యక్షుడు కొప్పిశెట్టి స్వామి నాయుడు, కూటమి నాయకులు బత్తుల సత్యనారాయణ షేక్ మీరా కుడిపూడి గోవిందరాజు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ పోతు జ్యోతి కుమార్ పైడికొండల వీర నాగేశ్వరరావు కట్ట సత్యనారాయణ పోలుగుమాటి శ్రీకాంత్ తదితర నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతీ రావు పూలే 199వ జయంతి వేడుకలు



**కపిలేశ్వరపురం(మనసులో మాట )ఏప్రియల్ 11..** కపిలేశ్వరపురం గ్రామంలో ఘనంగా జ్యోతి రావు పూలే 199వ, జయంతి వేడుకలు.మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో ప్రముఖ సంఘ సంస్కర్త దివంగత మహాత్మ జ్యోతి రావు పూలే 199 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సమీపంన గల జ్యోతి రావు పూలే విగ్రహం నకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద చిట్టూరి నాగేంద్ర ఆధ్వర్యంలో , తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్ ఆర్ ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.వితంతువుల పునర్వివాహం, మహిళల అక్షరాస్యత కల్పనకు, కుల వివక్షత నిర్మూలనకు అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహనీయుడు జ్యోతి రావు పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. మహిళల అక్షరాస్యత పై వివక్షత చూపే అనాటి అగ్ర వర్గాల పురుష అహంకారులు పై అలుపెరగని పోరాటం చేసి బాలికల పాఠశాల స్థాపించారన్నారు. ఎన్నో పుస్తకాలు రచించిన పూలే జీవితం నేటి తరం యువతకు కు స్ఫూర్తిదాయకం అన్నారు.అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిట్టూరి నాగేంద్ర,బి.సతీ బాబు, పి.మురళీ కృష్ణ, మాజీ సర్పంచ్ శాకా శ్రీనివాస్, ఎన్. రాంజీ, జుత్తుక మల్లిఖార్జున్, కట్టా మురళి కృష్ణ,అంగాని నూకరాజు, మద్దా కృష్ణ మూర్తి,పిప్పర సంపత్ రావు , కే.వాసు,హెచ్ ఎమ్ వంగా శ్రీనివాస్, రాఘవులు మాస్టర్,అధిక సంఖ్యలో వివిధ సామాజిక వర్గాల సంఘ పెద్దలు , రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే

**-పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బీసీ నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** సమాజంలోని సాంఘిక దురాచారాలను, కుల వివక్షత రూపుమాపేందుకు మహాత్మా జ్యోతిరావు పూలే కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు అన్నారు. శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా గోదావరి గట్టున ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ బీసీ సెల్ అధ్యక్షుడు పీతా రామకృష్ణ ఆధ్వర్యంలో జాగృతి బ్లడ్ బ్యాంక్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహాన్ని పూలే చైతన్య వేదిక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు, బొమ్మన రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విగ్రహం ప్రారంభోత్సవానికి గవర్నర్ సుశీల్ కుమార్ షిండే హాజరయ్యారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావ్ పూలే విగ్రహం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. పూలే విగ్రహం ఎదురుగా ఉన్న 13 గజాల స్థలాన్ని అప్పటి జిల్లా కలెక్టర్ మాధవీలత సహకారంతో మాజీ ఎంపీ భరత్ రామ్ రూ 3.5 కోట్లు ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు కేటాయించి పూలే, అంబేద్కర్ భవనం నిర్మాణం చేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానవంతులు అవ్వడానికి పూలే, అంబేద్కర్ భవనం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్యకు కృషి చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విద్య ఒక్కటే మార్గమని భావించి మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో కుల వివక్షత ఇంకా కొనసాగుతోందని అన్నారు. దళితులకు చెందిన మృతదేహాన్ని గ్రామం రహదారిపై నుంచి తీసుకు వెళ్ళకుండా కట్టడి చేశారని అన్నారు. 72 సంవత్సరాల చరిత్రలో ఒక బీసీ వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ రాజమండ్రి ఎంపీగా విజయం సాధించి అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆయన హయాంలోనే రూ 3.5 కోట్లతో పూలే, అంబేద్కర్ భవనం నిర్మించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసి వెంకట్రావు, మార్గాని సురేష్, పోలు విజయలక్ష్మి, ఆరే చిన్ని, తిరగాటి దుర్గ, సంకిస భవానీ ప్రియ, ముప్పన శ్రీను, మునీశ్వరరావు, పంపన శ్రీను, మహ్మద్ షబ్బీర్, సుందర్ సింగ్, సూరిబాబు, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.





## సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలు మార్గదర్శకం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలు మార్గదర్శకమని పలువురు వక్తలు అన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువులో ప్రముఖ బీసీ నాయకులు మార్గాని చంటిబాబు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంటిబాబు మాట్లాడుతూ పూలే జీవిత విశేషాలను, ఆయన చేసిన సామాజిక సేవలను గుర్తు చేశారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే సామాజిక సంస్కర్తగా, రచయితగా విశేష కీర్తి పొందారన్నారు. కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి స్త్రీ విద్యకు బాటలు వేశారని... మహిళల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. 1873లో పూలే సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి అణగారిన వర్గాల సమాన హక్కుల కోసం పోరాటం చేశారని... సమానత్వం, న్యాయం అనే విలువలను సమాజానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో భీమన వెంకటేశ్వర గౌడ్, తణుకు నాగేశ్వరరావు, మట్ట శ్రీను, గంగి రాముడు, ఆశపు నాగేంద్ర, పీ వెంకటేశ్వరరావు, మట్ట చంటిబాబు, ఏసు, బుడ్డిగ అర్జున్ రావు, పలివెల నాగేశ్వరరావు, మారిశెట్టి శివన్నారాయణ, సత్తిబాబు పాల్గొన్నారు.

## జేఏసీలోకి రూరల్ ఉపాధ్యాయులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలో శనివారం జోన్ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధవళేశ్వరం డివిజన్ సెక్రటరీ జనరల్ గా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కే రమేష్ బాబు, జేఏసీ కార్యవర్గ సభ్యులుగా యూటీఎఫ్ రూరల్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు ఎన్నికైనట్టు యూటీఎఫ్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.



## పిఠాపురంలో జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 11:** స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఈనెల 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పురుషుల, మహిళల జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు నిర్వహణ కార్యదర్శి కోచ్ పి. లక్ష్మణరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఈ సెలక్షన్స్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పురుషుల మహిళల హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన వెల్లడించారు..

# స్వచ్ఛ నిడదవోలు లక్ష్యం

- ఈ నెల 18న ముఖ్యమంత్రి పర్యటనను దిగ్విజయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- మాలకోడూరు చెరువు అభివృద్ధి, ఎస్టీపీ ప్లాంట్లపై కీలక ప్రకటనలకు అవకాశం ఉందన్న మంత్రి దుర్గేష్
- కూటమి ప్రభుత్వం కొలువుదీరాక తొలిసారి నిడదవోలుకు సీఎం చంద్రబాబునాయుడు.. కూటమి కార్యకర్తల్లో మొదలైన ఉత్సాహం
- సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపు
- ముఖ్యమంత్రి పర్యటనతో నిడదవోలులో రాజకీయ సందడి





**నిడదవోలు (మనసులో మాట)ఏప్రియల్ 11..** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పర్యటనకు రానున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబునాయుడు చారిత్రాత్మక నిడదవోలు నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా సీఎం నిడదవోలుకు విచ్చేస్తుండటంతో మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో మాలకోడూరు చెరువు, చినకాశీరేవు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం, మహిళా కళాశాల ప్రాంగణం, కరెంట్ ఆఫీస్ స్థలం, పంగిడి రోడ్డులోని బ్రాహ్మణగూడెం ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పర్యటించిన ప్రాంతాల్లో సంబంధిత ఏర్పాట్లపై శనివారం సమీక్షించారు.

ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు పట్టణంలోని లయన్స్ హాస్పిటల్ సమీపంలోని మాలకోడూరు చెరువును, చినకాశీరేవు, ప్రజావేదిక కోసం ప్రస్తుతం ప్రెస్ మీట్ జరిగిన ప్రాంతం, కార్యకర్తల సమావేశం కోసం లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం, హెలిప్యాడ్ కోసం పంగిడి రోడ్డులోని బ్రాహ్మణ గూడెం ప్రాంతాలను పరిశీలించామన్నారు. అక్కడి నుండి సీఎం సభావేదికకు వచ్చి తిరిగి వెళ్లేలా రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. ఈ ప్రాంతాల ఎంపికపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈ విషయంపై సీఎంవోతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. పూర్తిస్థాయి చర్చలు జరిగాక కార్యక్రమం షెడ్యూల్ రూపొందిస్తామన్నారు. మే1 న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమానికి రావాల్సిందిగా సీఎం చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశానని, తుది నిర్ణయం వచ్చాక ఆ వివరాలు వెల్లడిస్తానన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ .. పట్టణ సుందరీకరణలో భాగంగా రూ. 5.5 కోట్లతో అభివృద్ధి చేయనున్న మాలకోడూరు చెరువును, చినకాశీరేవును పరిశీలించామని, వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సీఎం పర్యటన సందర్భంగా మాలకోడూరు చెరువు సుందరీకరణ, ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుపై కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత, నీటి సంరక్షణ, నీటి భద్రత తదితర అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నిడదవోలులో సైతం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి దుర్గేష్ మరియు కలెక్టర్ కీర్తి చేకూరి చినకాశీరేవులోని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎ. దుర్గేష్, కమిషనర్ కృష్ణవేణి, పలువురు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# క్రీడా హబ్ గా రాజమండ్రిని తీర్చిదిద్దుతున్నాం

### - ఈస్ట్ గోదావరి ప్రీమియర్ లీగ్ సీజన్-2 ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, సాంస్కృతిక రాజధానిగా ఉన్న రాజమహేంద్రవరాన్ని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతున్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. శనివారం లాలా చెరువు సమీపంలోని ఎస్పీ గ్రౌండ్స్ లో ఈస్ట్ గోదావరి ప్రీమియర్ లీగ్ సీజన్- 2ని ఎమ్మెల్యే శ్రీనివాస్, ఏఎస్పీ చెంచిరెడ్డి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి ఒకప్పుడు నేరాలు, మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంస్కృతిక రాజధానిని క్రీడా హబ్ గా కూడా మారుస్తున్నామన్నారు. ఇప్పటికే వీఎల్ పురం సెంటర్లోని వ్యాన్ స్టాండు వద్ద 14 కోట్ల రూపాయల కేంద్ర నిధులతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మించడానికి అన్నీ సిద్ధమయ్యాయని అన్నారు. ఫేజ్ -3లో మరో పదమూడు కోట్ల రూపాయలు రాబోతున్నాయని కూడా తెలిపారు. త్వరలోనే రాజమండ్రిలో అంతర్జాతీయ డ్రాగన్ బోట్ లీగ్ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియపరిచారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సానా సతీష్ సహకారంతో క్రికెట్ రంగంలో క్రీడాకారులను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. అదనపు ఏఎస్పీ చెంచి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులందరూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నగర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అందుకు నిదర్శనమని అన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు చల్లా బాలమురళీ, జయ కిషన్ సింగానియా మాట్లాడుతూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసేందుకే క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో క్రీడాకారులు ప్రతిభ కలిగి వెనకబడిపోతున్నారని, వారికి తగిన గుర్తింపు కోసమే ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈస్ట్ గోదావరి ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌లో 18 జట్లు పాల్గొంటున్నాయని, నెల రోజుల పాటు మ్యాచులు జరుగుతాయన్నారు. తమతో పాటు రామకృష్ణారెడ్డి, గంగా హాస్పిటల్స్ డాక్టర్ చంద్రశేఖర్ టోర్నమెంటుకు స్పాన్సర్స్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా మూర్తి చౌదరి, మిధున వర్మ వ్యవహరిస్తారని అన్నారు. ప్రతి రోజు ఎస్పీ గ్రౌండ్ లోనే రెండు మ్యాచ్లు జరుగుతాయని, నెల రోజుల పాటు ఈ టోర్నమెంట్ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కుమార్, కాలెపు సత్యసాయిరామ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సంస్కరణల ఆద్యుడు మహాత్మా జ్యోతి రావు పూలే

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** స్త్రీవిద్య, బాల్య వివాహ వ్యవస్థ రద్దు తదితర సంస్కరణల ఆద్యుడు జ్యోతిరావు పూలే అని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని కాకినాడ ఆర్టీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, కాకినాడ అసిస్టెంట్ మేనేజర్ టి. బాలకృష్ణ, జిల్లా ప్రధాన రవాణా అధికారి కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ మాలిమ్ భాషా, పీఆర్వో సిహెచ్ వెంకటరాజు మరియు వివిధ అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు అందరూ జ్యోతిరావు పూలే గొప్పతనాన్ని మరియు వారి దార్శనికత ను కొనియాడారు.

## కాకినాడ యాంకరేజ్ అండ్ డీప్ వాటర్ పోర్ట్ స్టివ్ డోర్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** కాకినాడ యాంకరేజ్ అండ్ డీప్ వాటర్ పోర్ట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయమును రంగయ్య నాయుడు వీధిలో యూనియన్ అధ్యక్షులు ఆవుల కాశి శనివారం ప్రారంభించారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పోర్టులో పనిచేసే స్టీవ్ డోర్ వర్కర్లకు ఏ విధమైన గుర్తింపు లేదని కార్మికుల గుర్తింపు కోసం వారి సమస్యల పరిష్కారానికి ఈ యూనియన్ పని చేస్తుందని అన్నారు. ఈ యూనియన్ ఏర్పాటు ఎవరికీ వ్యతిరేకం కాదని కార్మికుల శ్రేయస్సు కోసమే ఈ యూనియన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కార్మికులు తమ పని చేసే చోట మంచినీటి సౌకర్యం ఐడెంటి కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాల సాధన కోసం అందరూ కలిసి రావాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నేటి నుంచి ఈ యూనియన్ ఆఫీస్ కేంద్రంగా యూనియన్ పని చేస్తుందని అన్నారు. కార్మికులంతా ఆఫీస్ కి వచ్చి తమ సమస్యలు చెప్పుకుని పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు. పోర్ట్ లో పనిచేసే వివిధ రకాల కార్మికులందరూ ఈ యూనియన్లో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్, సయ్యద్ అనీఫ్, నాయకులు మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, పిల్లి రమణ, కుమార్, బిఎన్ఎస్ కుమార్, బి నవీన్ కుమార్, నాగు, ప్రభాకర్ రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### - కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** కాకినాడ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను నూరు శాతం పరిష్కారం అయ్యేలా అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కింద అందిన అర్జీల పరిష్కార పురోగతిపై జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్ని శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. గత మూడు నెలలుగా వివిధ శాఖలో నమోదైన అర్జీల వివరాలు, పరిష్కార పురోగతి, అర్జీదారుల సంతృప్తి, పబ్లిక్ ప్రెసుపెక్షన్ వంటి అంశాలపై జేసీ అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో వివిధ సమస్యలపై గత మూడు నెలల్లో 51002 అర్జీలు అందాయని, వీటిలో 45126 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. 1747 ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్నాయన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను శాఖలు హెచ్ఓడిలు స్వయంగా ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తప్పనిసరిగా అర్జీలను నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీ నూరు శాతం నాణ్యతతో పరిష్కారం అయ్యేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారుల సంతృప్తి స్థాయి పెంచేలా తగిన పరిష్కారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి నెల రెండవ శుక్రవారం అధికారులతో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అనుగుణంగా జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులు సన్నద్ధం కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు 3 నెలలు లక్ష్యం నిర్దేశించుకుని సిటిజన్ ఫీడ్ బ్యాక్, పబ్లిక్ ప్రెసుపెక్షన్ మెరుగుపడేందుకు తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, కాకినాడ డీఎల్డీవో వాసుదేవరావు ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాల సాధనలో టీడీపీ...


### - చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, లోకేష్ ఆధ్వర్యంలో యువతకు అవకాశాల...

### - పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి టీడీపీ కట్టుబాటు - మాజీ ఎమ్మెల్యే పిల్లి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు వాకలపూడి, మహాలక్ష్మి నగర్‌లోని తమ నివాసంలో రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు మాట్లాడుతూడ సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సామాజిక పురోభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య అనేది జన్మహక్కు అని, సామాజిక హోదాతో సంబంధం లేకుండా అందరికీ విద్య అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్య, ఉపాధి, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని కొనియాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ విద్య, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తూ, భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నుంచే పేదలు, వెనుకబడిన వర్గాలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపించిన మార్గంలోనే సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు టీడీపీ నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జ్యోతిరావు పూలే విద్య ఆధారిత సాధికారతకు స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను కార్యాచరణలో అమలు చేస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే - గుబ్బల శ్రీనివాస్



**రాజోలు, ఏప్రిల్ 11 మనసులోమాట:** దేశంలో తొలితరం సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు. మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు రాజోలు మండలం తాటిపాక గ్రామంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలవేసి శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్దం కాలం నాడు ఆచార వ్యవహారాలు, కుల వ్యవస్థతో కూడిన ఛాందస భావాలు తీవ్రంగా ఉండేవని, అటువంటి పరిస్థితులలో కాలానికి, సమాజానికి ఎదురెల్లి సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యం కోసం పాటుపడిన ధీశాలి పూలే అని అన్నారు. ఆడబిడ్డలకు చదువు ఎంతో ముఖ్యమని నమ్మి వారి విద్యాభివృద్ధికి శ్రమించిన గొప్ప సంస్కర్త అని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తికదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజోలు ఎంపీపీ కడలి శ్రీ దుర్గ, యాండ్ర దొరబాబు, కాండ్రేగుల సత్యనారాయణ, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లా పరంకుశరావు, తాటిపాక టీడీపీ ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, పితాని సూరిబాబు, కడలి మోహన్, ఎలుమార్తి రాము, కుడుపూడి శివమణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## పూలేకు పెన్షనర్స్ ఘన నివాళి

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** ఏపీ ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్స్ సంఘ కార్యాలయములో మహాత్మా జ్యోతి రావ్ పూలె జయంతి పురస్కరించుకొని అధ్యక్షులు కె. పద్మనాభం, ప్రధాన కార్యదర్శి టి. నూకరాజు, కోశాధికారి శేషగిరి మరియు సంఘ సభ్యులు అధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు. మహారాష్ట్రకు చెందిన గొప్పభారతీయ సమాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కులవ్యతిరేక ఉద్యమకారుడు, అంటరానితనము కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధారణకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమములో సుమారు 50 మంది సభ్యులు రాంబాబు,జి. వి ప్రసాదరావు, అర్జునరావు, అజిద్, ఎమ్. సిహెచ్. సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం,సాజిదా, సిహెచ్ సరోజిని, సరోజిని, సరస్వతి,లక్ష్మి,, మాణిక్యం మున్నాగువారు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



**పిఠాపురం( మనసులో మాట) ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పిఠాపురం వైఎస్సార్సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు, పార్టీ వివిధ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ నగరపాలక సంస్థ చలివేంద్రాల ఏర్పాటు

### - ఇంచార్జి కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..**కాకినాడ నగరం లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కాకినాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం కాకినాడ జీజీహెచ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన 16 కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు దాహంతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకుని కార్పొరేషన్ అందిస్తున్న చల్లని తాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ దుర్గాప్రసాద్, ట్యాప్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాంట్రాక్టర్ పచ్చారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎస్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి

### "ప్రతి బాలిక చేతిలో పుస్తకం ఉండాలి" అని కలగన్న మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే...



**కాకినాడ (మనసులో మా ఏప్రిల్ 11..** ఓ ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఓ ఎస్ జి ఫౌండేషన్ అధినేత శివ దళాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సంస్కర్త, సామాజిక చైతన్యవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం, మహిళా సాధికారత, బీసీల అభ్యున్నతి వంటి అంశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు విద్య, ఉపాధి, సామాజిక గౌరవం పొందాలంటే చైతన్యం, విద్యే మార్గమని ఆయన ఎంతో ముందుగానే గ్రహించి తన జీవితాన్ని ఆ దిశగా అంకితం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత సామాజిక చరిత్రలో ఒక వెలుగు దీపమని తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే భారత సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాలు విద్య ద్వారా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ప్రతి బాలిక చేతిలో పుస్తకం ఉండాలని, మహిళ చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని పూలే కలగన్న స్వప్నం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పూలే చూపించిన మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

1827 ఏప్రిల్ 11న జన్మించిన జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వ భావన స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని, 1890 నవంబర్ 28న ఆయన పరమపదించారని గుర్తుచేశారు. దిగువ వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ఆయన తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని వివరించారు. ఆ సంస్థ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమానత్వానికి బలమైన పునాది వేశారని అన్నారు. ప్రతి మహిళ చదువుకోవాలని, ప్రతి బాలికకు విద్య హక్కుగా అందాలని మహాత్మా జ్యోతిరావు పూలే సంకల్పించారని వక్తలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణే నగరంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించడం భారత విద్యా చరిత్రలో విప్లవాత్మక ఘట్టమని పేర్కొన్నారు. మహిళ చదువుకుంటే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మకం నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదేవిధంగా వితంతువుల సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం కూడా ఆయన అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తుచేశారు. బీసీలతో పాటు రైతులు, కూలీలు, సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన ధ్యేయంగా పెట్టుకున్న మహోన్నత వ్యక్తిత్వం జ్యోతిరావు పూలేదని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అనేక సందర్భాల్లో ప్రాచీన యుగంలో గౌతమ బుద్ధుడు, ఆధునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే తనకు మార్గదర్శకులని పేర్కొన్నారని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పారావు, ఓ ఎస్ జి ఫౌండేషన్ అధినేత శివ దళాయి, లావేటి జగన్, చల్ల రామిరెడ్డి, ఉప్పాడ శివకుమార్, తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించారు

# ఇందుపల్లి యువకుడికి ఎంఏ తెలుగు పట్టా

### - నాట్య రంగంలో కృషికి నన్నయ విశ్వవిద్యాలయం సత్కారం



**అమలాపురం(మనసులోమాట) ఏప్రిల్ 11:** అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయుల అకాడమీ వ్యవస్థాపకుడు నాగిరెడ్డి దుర్గాప్రసాద్‌కు విశిష్ట గౌరవం లభించింది. ఆయనకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు పట్టా ప్రదానం చేయబడింది. నాగిరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల్లో భరతనాట్యం ప్రదర్శనలు నిర్వహిస్తూ కళను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మాత్రమే కాకుండా తన గ్రామానికి, తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ చెందినదన్నారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తానని నాగిరెడ్డి దుర్గాప్రసాద్ తెలిపారు.దీంతో ఇందుపల్లి గ్రామ ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా అభినందించారు. గ్రామానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి ఎంఏ తెలుగు పట్టాను సాధించడం ద్వారా నాగిరెడ్డి దుర్గాప్రసాద్ యువతకు ఆదర్శంగా నిలిచారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఆకట్టుకున్న పందలపాక హైస్కూల్ విద్యార్థుల మాక్ పార్లమెంట్




**అనపర్తి ( మనసులో మాట) ఏప్రిల్ 11:** అనపర్తి నియోజకవర్గం పందలపాక పిపిపిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్థానిక పాఠశాలలో శనివారం ప్రదర్శించిన మాక్ పార్లమెంట్ అద్యంత ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరెడ్డి, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కే సత్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్య, పర్యావరణం, క్రీడలు, రైతాంగ సమస్యలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలు తదితర అంశాల మీద ఈ మాక్ పార్లమెంటు సమావేశాలు జరిగాయి. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు పాలక మంత్రివర్గం సూటిగా చెప్పిన సమాధానాలు వాస్తవ పార్లమెంటు సమావేశాలకు అద్దం పట్టినట్టు జరిగాయి. సభ్యుల వ్యంగ్యాస్త్రాలు, సామెతలు, సమయస్ఫూర్తి సమాధానాలు సమావేశాల మధ్యలో నవ్వులు పూయించాయి. ఒకానొక దశలో ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరికి వచ్చి గలాటా చేసే ప్రయత్నం చేయగా, చాకచక్యంగా వ్యవహరించిన మార్సల్స్ సభను నియంత్రించారు. స్పీకర్ సమయస్ఫూర్తి నిర్వహణతో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య అనేకసార్లు తలెత్తిన ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది. దీనిలో పలు బిల్లులు మెజార్టీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందాయి. అంతకుముందు మెజార్టీ సభ్యులు బృందం నుంచి ఏర్పాటుచేసిన ప్రోటీన్ స్పీకర్ కొద్ది సమయం సభను నడిపి మెజార్టీ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా స్పీకర్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ ఉపాధ్యాయులు చిన్న వెంకటకృష్ణారెడ్డి, తలాటం సూర్యచంద్రరావు తదితరులు మాకు పార్లమెంట్ విశేషాలను, దానివల్ల విద్యార్థులు కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం అద్భుతంగా ప్రదర్శన చేసిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పంపన వీర సత్యనారాయణ స్టాఫ్ సెక్రటరీ కర్రి వీర్రెడ్డి, పిజిటి ఇంచార్జ్ కే నాగబాబు, పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి, చిలుకూరి శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు నాగరత్నం ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**సంప్రదాయ బద్ధంగా స్వామివార్లను పెండ్లి కుమారునిగా .. అమ్మవార్లను పెండ్లి కుమార్తెగా అలంకరణ**

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 11 :** భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు 15వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను శనివారం ఉదయం 10.30 నిమిషాలకు సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) స్వామివారిని దర్శించుకుని వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. 8 రోజులపాటు కల్యాణోత్సవం, గరుడోత్సవం, వైభవోత్సవం, రథోత్సవం, ఉంజల సేవ వంటి ఇత్యాది కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం భగవత్ సేవనేనని, 15 ఏళ్లుగా ఎంతో గొప్పగా స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముందుగా మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో కడలి వెంకటేశ్వరరావు, హైమావతి దంపతులచే ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు స్వామివార్లను పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తె చేశారు. సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షులు వెంకటరాజు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, 12న స్వామి వారి కల్యాణోత్సవం, 13న గరుడోత్సవం, 14 వైభవోత్సవం, 15న రథోత్సవం, 16న ఉంజల సేవ, 18న అన్న సమారాధన జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, గోన్నాబత్తుల మల్లేశ్వరరావు, కడలి ఫణి భక్తులు పాల్గొన్నారు.

## ఫూలే ఆశయాలను కొనసాగించాలి

**మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను కొనసాగించాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ**



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 11..** పూలే 199 వ జయంతి వేడుకలను ఏలేశ్వరం ఆర్ టీ సి డిపో లో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి యువత కార్మికులు ఉద్యోగస్తులు పూలే ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమన సూరిబాబు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చొరవ చూపాలన్నారు. అనంతరం పూలే జయంతి సందర్భంగా డిపో మేనేజర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో కే. టి. మూర్తులు, ఎల్ వి ఎస్ నారాయణ, ఎన్ నారాయణ, కే ప్రవీజ్, ఏ బి జి ఎస్ రావు, జె శ్రీను, ఎస్ సి హెచ్ బాబు, గ్యారేజీ సురేష్ సిబ్బంది ఉన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా ఎచీవర్స్ డే వేడుకలు




**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 11:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం లో ఫైనల్ ఇయర్ చదువుతూ వివిధ కంపెనీ లలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిటెక్ పట్టా తో పాటు మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం అనేది ఆదిత్య ఆశయం.ఆ విధంగా విజయం పొందిన విద్యార్థినీ,విద్యార్థులు తల్లిదండ్రులకు ఆదిత్య యాజమాన్యం వినూత్న రీతిలో అభినందన పూర్వక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థలు నాలుగు దశాబ్దాలుగా కేజి నుండి పిజి వరకు నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల,తల్లిదండ్రుల మన్ననలను,విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రంలోని విద్యార్థులే కాకుండా దేశ, విదేశాలలో గల ఎందరో విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ఇవ్వడమే కాకుండా మంచి కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు కూడా పొందేలా చేసి వారి జీవితాలకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతుంది. ఇంజనీరింగ్ లో ప్రవేశించిన నాడు అన్న మాట ప్రకారం బిటెక్ పట్టా తో పాటు మంచి సంస్థ లో ఉద్యోగ నియామక పత్రాలతో బయకు పంపిస్తామని మాటను నిజం చేస్తూ అందుకు తమ వంతు సహకారాన్ని అందించిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ విన్నూత్నంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి సభ కు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ సంవత్సరం అత్యుత్తమ వార్షిక వేతనం 39.6 లక్షలు,31లక్షలు,29లక్షలు వంటి 20 లక్షలు కు పైగా వార్షిక ప్యాకేజీ లతో 30మంది,10 లక్షల వార్షిక వేతనం ఆ పైన 55మంది మొత్తం 4400 పైగా విద్యారులు 251కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆనందదాయకం అని సతీష్ రెడ్డి అన్నారు. అనంతరం వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తూ యాజమాన్యం తరపున ప్రశంసా పత్రం,జ్ఞాపిక,దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్స్ డా ఏ రమేష్,రమాశ్రీ,రవి తంగజం,జి సురేష్,వివిధ విభాగాల డీన్ లు,వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది,ప్లేస్ మెంట్ విభాగం సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణం

**- నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే యనమల దివ్య**




**తుని, (మనసులో మాట) ఏప్రియల్ 11..** పారిశ్రామిక ప్రగతిలో తుని నియోజకవర్గం ముందజలో నడిపిస్తానని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హామీ ఇచ్చారు. ఆర్థిక వృద్ధి సాధనకు పారిశ్రామికీకరణ అవసరమని రాబోయే కాలంలో పెట్టుబడులు సాధించి పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని తుని ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో యనమల దివ్య అన్నారు. ఇవాళ ప్రమాణస్వీకారం చేసిన నూతన పాలక వర్గానికి శు భాభినందనలు తెలియజేస్తూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సందేశాన్ని సీనియర్ నేత యనమల రాజేష్ ద్వారా పంపారనీ తెలియజేశారు. కారుమూరి భద్రరావు నేతృత్వంలో అతిధి ఫంక్షన్ హాలులో జరిగిన ఛాంబర్ ప్రమాణస్వీకారోత్సవానికి మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్యకు వర్తక వాణిజ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఛాంబర్ అధ్యక్షుడిగా కారుమూరి భద్రరావు, కార్యదర్శిగా తాడి వెంకట లక్ష్మీనారాయణరెడ్డి, కోశాధికారిగా చోడిశెట్టి లింగరాజు, ఉపాధ్యక్షులు కుసుమంచి సత్యనారాయణ,పోతల రమణ,దాసరి జగ్గరాజు అత్తి మురళీ కృష్ణ,సహాయక కార్యదర్శులుగా డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు,మలిపెద్ది విశ్వేశ్వరావు, దంతులూరి బాబు, కేతవరపు నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శిగా పులపర్తి మహేష్ సహా మిగతా కార్యవర్గ సభ్యుల చేత ఎమ్మెల్యే యనమల దివ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ వాణిజ్య పరంగా తుని పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని పరిశ్రమల స్థాపనకు ఈప్రాంతం అనువుగా ఉన్నందున పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో వచ్చేందుకు ఉత్సాహంగా చూపుతున్నందున తుని ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతుందని చెప్పారు, వర్తకులు ఏసమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు యినుగంటి సత్యనారాయణ,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, సూరంపూడి చంద్ర శేఖర్, చోడిశెట్టి గణేష్,పరవాడ తాతబాబు,వర్తక వాణిజ్య ప్రముఖులు చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, పెనుగొండ కామరాజు, నరిశె శివాజీ, నార్ల రత్నాజీ,కుచ్చర్లపాటి పవన్,కుక్కడపు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్ 126 రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- నాణ్యమైన గోనె సంచులు అందించాలి - ఎమ్మెల్యే ధర్మరాజును కోరిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు..**




**భీమడోలు (గుండుగొలను) ఏప్రిల్ 11(మనసులో మాట)..** పి.ఆర్ 126 రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నాణ్యమైన గోనె సంచులు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వెంకట్రావు కోరారు. శనివారం భీమడోలు మండలం గుండుగొలను సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి వచ్చిన ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజును కలిసి రైతు సంఘం నాయకులు ధాన్యం కొనుగోలు సమస్యలను వివరించారు. పి.ఆర్ 126 రకం ధాన్యాన్ని కొనాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక దిగుబడులు వస్తున్నాయని, కాస్త లాభదాయకంగా ఉంటుందని రైతులు, కౌలు రైతులు పి.ఆర్ 126 రకం వరి పంటను సాగు చేస్తున్నారని చెప్పారు. అయితే ప్రభుత్వం వివిధ కారణాలతో ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెబుతున్నదని, దీనివలన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వ్యవసాయ శాఖ కొనుగోలు చేయలేమని, పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేస్తామని ఈ రకంగా చెప్పడం వలన రైతులు గందరగోళం పడుతున్నారని వివరించారు. ప్రస్తుత రబీ సీజన్ సంబంధించి పి.ఆర్ 126 రకం ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చిరిగిన గోనె సంచులు కాకుండా నాణ్యమైన గోనె సంచులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం అమ్మిన సొమ్ములతోపాటు రవాణా కిరాయిలు, హమాలీ చార్జీలు కూడా సకాలంలో చెల్లించే చర్యలు చేపట్టాలని కోరారు.



# నిత్యావసర సరుకులు పంపిణీ

**-కోరమండల్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు..**

**కాకినాడ (మనసులో మాట ఏప్రిల్) 11..** కాకినాడ లోని రమణయ్య పేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ శనివారం చేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో దానగుణానికి ఉత్తమ స్థానం ఉందని అన్నారు. మనసును సుఖశాంతులతో నింపుకోవడానికి సేవను మించిన సాధన ఏదీ లేదన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, వారి అవసరాలు తీర్చడం కనీస మానవ ధర్మమన్నారు . ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో కోరమాండల్ మహిళా సంఘ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి ,సభ్యురాలు మాధవి , మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు , రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

**- మాజీ ఎంపి అనురాధ**



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్11:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎంపి చింతా అనురాధ పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా అమలాపురంలోని సుబ్బారాయుడు చెరువు పిల్లల పార్కు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్ కుడుపూడి సూర్యనారాయణరావు అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు వంటెద్దు వెంకన్నాయుడు కుడుపూడి భరత్ గారు, మట్టపర్తి నాగేంద్ర మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి సంసాని నాని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 11:** అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. సామాజిక అసమానతలు తొలగించిన క్రాంతిరేఖ దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ మహాత్మ జ్యోతిరావు పూలే అని, పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించు కుంటూ, వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనపర్తి మండల, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన జ్యోతిబా పూలే

**- మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేశారు - ఏలూరులో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు**

**- వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ లు**



**ఏలూరు, ఏప్రిల్, 11(మనసులో మాట)** .. సామజిక సంస్కరణలతో పాటు మహిళా విద్యకు పాటిపడిన మహా వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ లు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఆర్దికంగా గానీ, సామాజికం గానీ ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు విద్య చాలా అవసరమని మహాత్మా జ్యోతిబా పూలే ఆనాడే చెప్పారని, చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా సమాన హక్కుల కోసం పోరాడారని, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహిళలు గుమ్మం దాటడానికి కూడా ఆలోచించే ఆ రోజులలో మహిళలు విద్యకు కృషిచేసిన మహా వ్యక్తి జ్యోతిబా పూలే అని. ఆయన సహచరి సావిత్రిబాయికి గురువుగా మారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, మెరుగైన సమాజ స్థాపనకు పూలే కృషిచేశారని కలెక్టర్ ఈసందర్భంగా గుర్తుచేశారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని తెలిపారు. పేదవర్గాల అభివృద్ధికి పూలే చేసిన సేవలు నేటి తరం వారికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిబా పూలే ఒకరని, బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం పూలే అని, 200 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి అన్నారు. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారన్నారు.

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ సమాజంలోని వెనుకబడిన వర్గాలు విద్య, మానవ హక్కులు కోసం మహాత్మా జ్యోతిరావు పూలే అలుపుఎరగని పోరాటం చేశారన్నారు. అత్యంత వెనుకబడిన కులాలు వారికి అభివృద్ధి, సంక్షేమ కోసం పూలే ఎంతగానో కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ఉన్న మహానాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిబా పూలే భావాలు, ఆశయాలను ప్రజలలోనికి తీసుకువెళ్లాలన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , వాటిని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలు అభ్యున్నతికి వారికి సామాజిక న్యాయం అందించేందుకు తన జీవితాన్ని పూలే అంకితం చేశారన్నారు. సమాజంలో అసమానతలు తోలగడానికి పూలే ఎంతో శ్రమించారన్నారు. బిసి ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు.

# జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి: డాక్టర్ తాడి



**రాజోలు ఏప్రిల్ 11 మనసులోమాట:** సామాజిక విప్లవ యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకోవాలని కోనసీమ జన చైతన్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ తాడి సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండ హైస్కూల్లో జ్యోతిరావు పూలే 99వ జయంతిని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పట్టాభి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ సెక్రటరీ ఎన్ వి వి సత్యనారాయణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ను అందరూ ఆదర్శం తీసుకోవాలన్నారు. కోనసీమ జన చైతన్య వేదిక అధ్యక్షులు తాడి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సామాజిక విప్లవ యోధుడు జ్యోతిరావు పూలే అని తన సొంత ఇంట్లోనే పాఠశాల పెట్టించి 1848లో దాదాపుగా 40 పాఠశాలలు సొంతింటిలోని భావించే ఒక ప్రవర్తన మార్పు నాంది పలికారని భార్య సావిత్రిబాయి పూలేను చదివించి మొట్టమొదటి ఉపాధ్యాయులుగా చేశాడని ఈ దేశంలో అసమానతలు లేని సమాజం కోసం చేశారని తెలిపారు. వితంతువులకు పురుడు పోసి పిల్లలను పెంచి పెద్ద చేసి వివాహాలు జరిపే వారిని జ్యోతిరావు సావిత్రిబాయి పూలే చేశారని అన్నారు. కే శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని కుల వివక్షతను రూపుమాపి దేశములో అణగారిన కులాలకు సామాజిక న్యాయం ఆర్థిక స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కి ఘననివాళులు అర్పించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** కాకినాడ జిల్లా జగ్గంపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేట హైస్కూల్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజ సేవలు, విద్యా ప్రాధాన్యతపై చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్,మాదారపు వీరబాబు,రేవూరి శ్రీను, అడబాల వీరబాబు, గోకేడ పండు,గొల్ల, శ్రీను,వంశీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### తుని లో సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు

## పూలే జయంతి వేడుకలు

### - ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దివ్య

**తుని (మనసులో మాట) ఏప్రియల్ 11..** సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే, సావిత్రి బాయీ పూలే దంపతులకు ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఘన నివాళి అర్పించారు,బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ అధ్యక్షతన తుని పట్టణంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక మున్సిపల్ పార్కు వద్ద జరిగిన ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయిలతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్యకు బీసీ ఐక్యవేదిక నాయకులు పక్కుర్తి గోవిందరావు,జానా గౌరీశంకర్,కరెళ్ళ గణపతిరావు, కర్రి వెంకటరమణ, అహ్మద్,నెల్లిపూడి బ్రహ్మాజీ, నెల్లిపూడి రాజబాబు,ఎండపల్లి నాగేశ్వరరావు, నాగు, మాచర్ల బాబ్జీ తదితరులు ఘన స్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు తో కలిసి జ్యోతిరావు పూలే,సావిత్రి బాయీపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే యనమల దివ్య అట్టడుగు వర్గాల చదువులకు పరితపించిన మహానీయులు పూలే దంపతులని కొనియాడారు. పూలే లక్ష్య సాధనకు బీసీ సంఘాలు ఒకే తాటిపై పయనించాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో ఎస్ ఎల్ రాజు,మోతుకూరి వెంకటేష్, సూరంపూడి చంద్రశేఖర్,కుక్కడపు బాలాజీ,చోడిశెట్టి గణేష్, పరవాడ తాత బాబు,చిటికెల శ్రీనివాసరావు,సుర్ల బోడయ్య, తమరాన సత్యనారాయణ,తమరాన వరలక్ష్మీ రామకృష్ణ, మామిడి దాసు, అల్లు రాజు, దండెం నాగు,గెడ్డమూరి శివ, వంగలపూడి వంశీ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### జాన్ వెస్లీ ఆధ్వర్యంలో

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వైస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో జగ్గంపేట లో ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ఈరోజు మహిళలు చదువుకుంటున్న ఉద్యోగాలు చేస్తున్న దానికి కారణం ఆరోజు జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి భాయ్ పూలే తో మొట్టమొదటి బాలికాల పాఠశాల ఏర్పాటు చేయడమే మూల కారణమని కొనియాడారు.అంటరాని తనం నిర్మూలించడానికి సత్య శోధక్ సమాజాన్ని స్థాపించారని తెలియజేసారు.అందరూ ఆయన ఆశయాసాధనానికి కృషిచేయాలనీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సామజిక కార్యకర్తలు సత్యానందం వల్లూరి, పీజీ కుమార్, నొక్కు విజయరాజు, నీలపల్లి అప్పారావు, గుడాల శాంతి ప్రసాద్, పోతుల క్రిస్టోఫర్, ఇలాపాటి కిషోర్, శభాష్టీన్, జయబాబు, జాన్ , చందు, తదితరులు పాల్గొన్నారు

# అనపర్తి వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**అనపర్తి ( మనసులో మాట) ఏప్రిల్ 11:**భారతదేశం గర్వించ దగ్గ సమాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శనివారం అనపర్తి లోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణా రెడ్డి(రాంబాబు) లతో పాటు పలువురు బిసి, ఎస్సి నాయకులు పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీరు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా విస్తరణ కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, తన భార్య తో కలిసి తొలి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా ఆయన మహిళా అభ్యుదయానికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు అన్నారు. పూలే కుల వ్యవస్థ చాటున జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ఆయన ఎన్నో ఉద్యమాలు చేపట్టి, విద్యే సమాజ అభివృద్ధికి మూలమని నమ్మిన ఆయన ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కృష్ణారెడ్డి తదితర వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, జడ్పీటీసి సత్తి వెంకటరెడ్డి, పొలమూరు ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఇమ్మంది విజయకుమారి, ఎంపీటీసీలు కొండేటి భీమేష్, ఏడుకొండలు, కర్రి దాసు, బండారు శ్రీను, తుమ్మ సత్యనారాయణ, వార్డు సభ్యులు యాసిడ్ రాము, రామకృష్ణారెడ్డి, మాదాబత్తుల శంకర్ బాబు, కానూరి కృష్ణ, మాచర్రావు, చిట్టూరి పుండరీ వాసులు, బుల్లి వెంకటరెడ్డి, మండా శ్రీను, సత్తి గంగిరెడ్డి, కాదా వెంకటరమణ, గుత్తుల రాఘవ, కాదా లోవ దుర్గారావు, పిల్లి నాగేశ్వరరావు, చిట్టూరి వెంకట్రావు, చిట్టూరి ఏసు, నందికోళ్ల రవికుమార్, వీరయ్య కాపు, సునీల్, నారా కృష్ణ, వెంకటేష్, తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలమూరు శ్రీ బుద్ధవరపు ట్రస్ట్ ను సందర్శించిన, వెంకట రాజు



**అనపర్తి ( మనసులో మాట) ఏప్రిల్ 11:** శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకము జిల్లా స్థాయి నిర్వాహకులు అయినా అడిషనల్ డైరెక్టర్ వెంకట రాజు, శుక్రవారం అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమల తీరును పరిశీలించి, భోజనము ,కోడిగుడ్డు, ఆకుకూర నాణ్యత పై అభ్యంతరాలను వ్యక్తం చేసిన సందర్భముగా , శాసనసభ్యుల వారి అభ్యంతరాలు పై పరిశీలన నిమిత్తము, మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్నం భోజనం సరఫరా చేసే పొలమూరు గ్రామం లో శ్రీ బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించడం జరిగినది .ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులైన వెంకట రాజు, ప్రస్తుత ట్రస్టు లో నిలువ ఉన్న బియ్యం, కోడిగుడ్లు, ను పరిశీలించి దాని తోపాటుగా కూరలు తయారీలో ఉపయోగించే కూరగాయలు, పప్పు దినుసులు, ఆయిల్ మరియు ఇతర సామాగ్రిని పరిశీలించి నారు. పరిశీలన అనంతరము అనపర్తి శాసనసభ్యుల వారు శుక్రవారం రోజున మధ్యాహ్న భోజనము మెనూ నాణ్యత పై వ్యక్తపరిచిన అభ్యంతరాల పై వివరణ ఇవ్వవలసిందిగా బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ,పొలమూరు, నిర్వాహకులకు షోకాజు ను జారీ చేసి, దానిపై వివరణ ఇవ్వవలసిందిగా తెలియజేసి ఉన్నారు. ఈయన వెంట మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఎన్.ఎం.ఆర్ జడ్పీహెచ్ఎస్ చైర్ పర్సన్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లాస్థాయి ఎం డి ఎం సహాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గంగానగరంలో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

### - గ్యాస్ లీకై దారా మల్లేశ్వరరావు ఇల్లు దగ్ధం - అర్ధరాత్రి భారీగా అగ్నికీలలు ఎగసిపడడంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు



**పిఠాపురం, (మనసులో మాట)ఏప్రిల్ 11:** పిఠాపురం – విరవాడ మార్గంలోని గంగానగరంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాదం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. స్థానిక నివాసి దారా మల్లేశ్వరరావు ఇంట్లో గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు లీక్ అవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, తాటాకు ఇల్లు పూర్తిగా బూడిదైంది. అర్ధరాత్రి సమయంలో మంటలు ఎగసిపడటంతో పాటు, ఒక గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో భారీ శబ్దం వినిపించింది. మరో సిలిండర్ కూడా వేడికి ఉబ్బిపోవడాన్ని గమనించిన అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై పెద్ద ముప్పును తప్పించారు. అగ్నిమాపక అధికారి రామకృష్ణ తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని సుమారు గంటకు పైగా శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రెండు లక్షలు పైగా ఆస్తి నష్టం వాటిలినట్లు అగ్నిమాపక అధికారులు ధ్రువీకరించారు. అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రజలకు ఎటువంటి గాయాలు కాలేదని అగ్నిమాపక అధికారులు తెలియజేశారు.

# గోకవరంలో కంబాల ఆధ్వర్యంలో చలివేంద్రాలు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 11** : మండల కేంద్రం గోకవరం లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. గోకవరం లోని పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయం, దేవిచౌక్ కనక దుర్గమ్మ ఆలయం వద్ద కంబాల శ్రీనివాసరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాల వద్ద మజ్జిగ, త్రాగునీటి చలివేంద్రాలను ఎస్ఐ బి నాగమణి, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ప్రారంభించారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ప్రజల దాహార్తి తీర్చడం కోసం, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, కరిబండి వెంకటేశ్వరరావు, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, మంగ రౌతు పద్దరాజు, సుబ్బారావు, రామసేన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం ఆధ్వర్యంలో పూలే జయంతి

**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పిఠాపురంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ కుంచే చిన్న, సీనియర్ నాయకులు కోనేటి రాజు పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో ప్రతి ఒక్కరికీ విద్య అందాలని, ముఖ్యంగా మహిళా విద్య కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారని వారు కొనియాడారు. బాల్య వివాహాల నిర్మూలన, అస్పృశ్యత నివారణ, వితంతు పునర్వివాహాల పట్ల అవగాహన కల్పించడంలో ఆయన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించడమే పూలేకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. నాగేశ్వరరావు, కె. మణి, సమర్తకుర్తి శ్రీను, వి. సూర్యనారాయణ, అప్పారావు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విజయవంతంగా ఆర్&డి షోకేస్ 2026




**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 11:** భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ విమెన్ ( ఎస్ వి ఈ సి వి ) రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్ 11న ఆర్ అండ్ డి షోకేస్2026 విజయవంతంగా నిర్వహించబడింది. ఇది ఆర్ అండ్ డి షోకేస్ యొక్క 3వ ఎడిషన్ కావడం విశేషం. విద్యార్థులు మరియు అధ్యాపకుల్లో పరిశోధన సంస్కృతిని పెంపొందించేందుకు సంస్థ చేస్తున్న నిరంతర కృషికి ఇది నిదర్శనం. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా. జి. శ్రీనివాస రావు, వైస్-ప్రిన్సిపల్ ప్రొ. పి. వెంకట రామ రాజు వి ఈ డి ఐ సి డైరెక్టర్ (ఆర్ అండ్ డి) డా. రాజు ఏడ్ల, డీన్ (ఆర్ అండ్ డి) డా. జి. ఆర్. ఎల్. వి. ఎన్. శ్రీనివాస రాజు, విభాగాధిపతులు మరియు ఆర్ అండ్ డి కోఆర్డినేటర్లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 240కి పైగా విద్యార్థుల అకాడెమిక్ ప్రాజెక్టులు ప్రదర్శించబడి, వివిధ విభాగాల్లో వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం మరియు పరిశోధనా సామర్థ్యాన్ని ప్రతిబింబించాయి. ఉత్తమతను ప్రోత్సహించేందుకు ప్రతి విభాగం నుండి టాప్ మూడు ప్రాజెక్టులను ఎంపిక చేసి సత్కరించారు. దీని ద్వారా ఆరోగ్యకరమైన పోటీ మరియు నాణ్యమైన పరిశోధన ఫలితాలు ప్రోత్సహించబడ్డాయి. సభను ఉద్దేశించి మాట్లాడిన ప్రిన్సిపల్ డా. జి. శ్రీనివాస రావు, విద్యాసంస్థల్లో పరిశోధన ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ( ఎస్ టి జి) కు అనుసంధానమైన ఆధునిక సాంకేతిక రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వైస్-ప్రిన్సిపల్ ప్రొ. పి. వెంకట రామ రాజు మాట్లాడుతూ, బీటెక్ చదువులో పరిశోధన ఫలితాల ప్రాముఖ్యతను వివరించి, అవి భారతదేశంలో మరియు విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలు పొందడానికి మరియు మంచి కెరీర్ నిర్మాణానికి దోహదపడతాయని తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణ రూ, రెండు లక్షలు విరాళం



**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 11..** ఆత్రేయపురం రాజరాజేశ్వరి, వేణుగోపాల స్వామి,ఆలయాల పునర్నిర్మాణ నికి అద్దేపల్లి వెంకట సుబ్బారావు , భార్య రుక్మిణిల కుమారులు, కుటుంబ సభ్యులు రూ, 2లక్షలు (అక్షరాల రెండు లక్షల రూపాయలు) విరాళాన్ని ముదునూరి వెంకటరాజు కు అందజేశారు.. ఈ కార్యక్రమంలో రెండు అలయ చైర్మన్లు వేగేశ్న ప్రసాదరాజు , పులవర్తి విశ్వనాధం పాల్గొన్నారు.

# భీమడోలు ఎంఈఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ - ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్**




**ఏలూరు జిల్లా,భీమడోలు ఏప్రిల్ 11 (మనసులో మాట)..** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న మానస విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న భీమడోలు మండల విద్యాశాఖాధికారిపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యసంస్థలకు వంట పూట సెలవు ప్రకటించినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా స్థానిక మానస ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యం విద్యార్థులకు ప్రకటించినటువంటి వంట పూట సెలవను ఇవ్వకుండా విద్యార్థను మానసికంగా ఒత్తిడి చేస్తూ,,,విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్,కార్పొరేట్ విద్య సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన వంట పూట సెలవను ప్రకటిస్తుంటే భీమడోలులో ఉన్న మానస విద్య సంస్థ మాత్రం మాకు విద్యార్థులు ప్రాణాలు ముఖ్యం కాదు మాకు ర్యాంకులే ముఖ్యమంటూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని తెలిపారు. చర్యలు తీసుకోవాల్సిన మండలం ( ఎంఈఓ ) ఏమాత్రం కూడా స్పందించకుండా మానస విద్య సంస్థగా విద్యా సంస్థకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. తక్షణం జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి, నిర్లక్ష్యం వహిస్తున్న భీమడోలు మండలం, విద్యాశాఖ అధికారిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకొని, మానస ప్రవేట్ విద్యా సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, నాయకులు మణికంఠ,హార్దిక్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన - వసతి గృహాన్ని సందర్శించిన ఎక్సైజ్ అధికారులు



**తణుకు(మనసులో మాట),ఏప్రిల్11:** మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక పైడిపర్రు ప్రాంతంలోని సామాజిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ సంక్షేమ అధికారులతో మాట్లాడిన అధికారులు, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల వినియోగంపై ఎలాంటి సమాచారం ఉందా అని ఆరా తీశారు. విద్యార్థుల్లో ఎవరికైనా ఇటువంటి వ్యసనాలు ఉన్నాయా అని విచారణ చేపట్టారు. విద్యార్థులు డ్రగ్స్ లేదా గంజాయి వాడుతున్నట్లు గమనించినా, లేదా బయటి వ్యక్తులు వాటిని విక్రయించేందుకు ప్రయత్నించినా వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదిం చేందుకు అధికారిక మొబైల్ నంబర్లను హాస్టల్ అధికారులకు అందజేశారు. అదేవిధంగా వసతి గృహంలోని విద్యార్థు లతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎక్సైజ్ అధికారులు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్ప్రభావాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. మధుబాబు, ఎస్ఐ బి. లక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫణి కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సహాయం



**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రియల్ 11..** పట్టణంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రెండు కుటుంబాలకు మంత్రి సుభాష్ మానవత్వంతో ముందుకు వచ్చి మొత్తం రూ.25,000 ఆర్థిక సహాయం అందించారు. స్థానిక కమ్మవారి సావరంకు చెందిన అద్దంకి సూరిబాబు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో సూరిబాబు భార్య గంగకు మంత్రి సుభాష్ రూ.15,000 ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. పట్టణంలోని 21వ వార్డుకు చెందిన రేలంగి ఆనందకుమార్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి సుభాష్ రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మానసిక ధైర్యం కల్పించారు. అవసర సమయంలో తనకు అండగా నిలిచిన మంత్రి సుభాష్ మానవత్వానికి ఆయా కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, పార్టీ నేతలు రెడ్డి సురేష్, దంగేటి గౌరీశంకర్, ఇతర కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యశోధక్ సమాజ స్థాపకులు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు ఎమ్మెల్సీ పేరాబత్తు రాజశేఖరం, పలువురు బీసి సంక్షేమ సంఘాల నాయకులు..**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** ప్రభుత్వాసుపత్రి సమీపంలో గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద 200వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అవ్వార భరత్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ తదితరుల ముఖ్య అతిథులుగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అవ్వార భరత్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల ఉన్నతి, మహిళాభ్యుదయం కోసం మహత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన ఉద్యమాలు వర్తమాన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ఆద్యుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మేధావిగా జ్యోతిరావు పూలే నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జ్ అధికారి



## బలహీన వర్గాల అభ్యున్నతికి

# పూలే ఆదర్శం

### - ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

**తణుకు(మనసులో మాట),శనివారం11:** మహాత్మా జ్యోతీ రావు పూలే 199వ జయంతి వేడుకలు తణుకులో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీ రావు పూలే బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు, విద్యా విస్తరణకు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించేందుకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మహిళా కార్యదర్శి తమరాపు రమణమ్మ, రాష్ట్ర చేనేత మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి, పట్టణ తెదేపా అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, పట్టణ జనసేన అధ్యక్షుడు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు బొల్లాద నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్, ఆల్ ఇండియా బీసీ (యాదవ) సంఘ నాయకుడు కడియాల సూర్యనారాయణ, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పితాని మోహన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బసవా రామకృష్ణ, తణుకు ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, ద్వారకా తిరుమల డైరెక్టర్ ఆర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తో ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు భేటీ



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 11 :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రత్యేకంగా శనివారం విడివిడిగా సమావేశమయ్యారు. మొదట భీమవరం కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కలసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం పై చర్చించారు. గోదావరి జిల్లాలకు సంబంధించి పలు పెండింగ్ అభివృద్ధి అంశాలు మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు మధ్య చర్చ జరిగింది. అనంతరం నరసాపురం నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల పురోగతి పై కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టవలసిన మరిన్ని నూతన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై సమావేశంలో ఇరువురు చర్చించారు. ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చక్రవర్తి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, సీనియర్ నాయకులు సుభాష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు యథావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

### - జిల్లా స్థాయిలో తహశీల్దార్లు హాజరు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ఈ నెల 13న సోమవారం యథావిధిగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

జిల్లా స్థాయిలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌లో అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరవుతారని పేర్కొన్నారు.

**ఆన్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీలు స్వీకరణ..**



ప్రజలు తమ ఫిర్యాదులను meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు స్థితి తెలుసుకోవడానికి, ఇతర సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు.

ప్రజలకు సులభంగా సేవలు అందే విధంగా మండల, మున్సిపాలిటీ స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వేగంగా పరిష్కరించు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన వాట్సాప్ గవర్నెన్స్‌ను నెంబర్ 9552300009 అందుబాటులో ఉందన్నారు. కావున ప్రజలు తమ ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా పంపించవచ్చని, అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

# జాతీయ స్థాయి క్రీడలకు గొల్లపాలెం విద్యార్థుల ఎంపిక



**కాజులూరు (మనసులో మాట) మార్చి 11..** జాతీయ స్థాయి క్రీడలకు నలుగురు విద్యార్థులుఎంపిక కావడం జరిగిందని గొల్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ తెలిపారు. శనివారం గొల్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ నలుగురు విద్యార్థులు సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. నవంబర్ 22 నుండి 24 వరకు పులివెందులలో జరిగిన రా+ఖీ అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలలో జె. జయకృష్ణ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి, ఈ నెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడనీ, నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన అండర్-14 బేస్‌బాల్ స్టేట్ మీట్‌లో కె. లోకేశ్వరి దీపిక, డి. సంగీత, డి. ఆదర్శ్ అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల పీడీ జి. సునీల్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జె. రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముగ్రే శివశంకర్, తాడి వాసు రెడ్డి ,గ్రామ టీడీపీ అధ్యక్షుడు నక్క శ్రీను, అంగర శ్రీను, చందాల మల్లిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పీడీ ఇమ్మానుయేల్ రాజ్, ప్రసాద్, గంగరాజు, దుర్గారత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే కి ఘన నివాళి



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 11:** సనాతన చాందసవాద సమాజంపై సమర శంఖం పూరించిన దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు అన్నారు. తాళ్లరేవు ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు కుడుపూడి శివన్నారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రతినిధి కాశి రవీంద్ర, కెవిపిఎస్ మండల అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాస్, నల్లి ఈశ్వరరావు, ఎండియూడబ్ల్యూఏ అధ్యక్ష కార్యదర్శులు కన్నీడి వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పెయ్యల రమేష్, సిఐటియు నాయకురాలు ఈశ్వరి బాయి, విశ్రాంత ఉద్యోగులు అత్తిలి బాబురావు, రేవు నాగేశ్వరరావు, మేడిశెట్టి నారాయణరావు మాట్లాడారు. 19వ శతాబ్దంలోనే మహిళా సాధికారతను గుర్తించి భార్యను విద్యావంతురాలిని చేయడమే కాకుండా, సామాజిక సంస్కరణోద్యమంలో సావిత్రి బాయికి వెన్నుదన్నుగా నిలచిన నిజమైన స్త్రీవాది పూలే అన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించి వితంతు పునర్వివాహాలను ప్రోత్సాహించడం. దళితులకు, శూద్రులకు, మహిళలకు పాఠశాలలు తెరిచారని గుర్తు చేశారు. ఇందుకు అప్పటి చాంధసవాద సమాజం నుంచి ఎదురైన ఇబ్బందులను, అవమానాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొంతు మోహన్, తాడి షన్ముఖరాజు, గోడి భాస్కరరావు, దుప్పి అదృష్టదీపుడు, సలాది సత్య కృష్ణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులందరూ భాగస్వామ్యం కావాలి



**కిర్లంపూడి (మనసులో మాట) ఏప్రిల్ 11..** కాకినాడ జిల్లా కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఎస్సై జి. సతీష్ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులు ఎడారులుగా మారడం వల్ల ప్రకృతి సమతుల్యం అవుతున్నది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థి ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క నాటాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల అది పెరిగి ఆ చెట్టు మనందరికీ చల్లని నీడతోపాటు మంచి మంచి ఆక్సిజన్ అందించడమే కాకుండా , అందరికీ మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్ట్ వారి సహకారంతో పర్యావరణ పరిరక్షణ కోసం ఈ స్కూల్ కి 500 సపోటా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పాఠశాలలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ జరుగుతుంది అని, ప్రిన్సిపల్ గాడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు, పెంటకోట సత్యనారాయణ, తోట ఆశాజ్యోతి, దాడి సూరిబాబు మాస్టారు, పోలీస్ సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



బాలికల కోసం మొదటి పాఠశాల ను కట్టిన

# మహనీయుడు పూలే

## - డీవైఈఓ బీ దిలీప్ కుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 11:** అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చిన గొప్ప సంస్కర్త జ్యోతి రావు పూలే అని కొవ్వూరు డివిజన్ డీవైఈఓ, టెన్త్ స్పాట్ అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక శ్రీరామ్ నగర్ లో గల బీవీఎం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారభించింది కూడా వీరేనన్నారు. పూలే భార్య సావిత్రి భాయి పూలే దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా కీర్తి గడించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఎం అమల కుమారి, డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఉమా మహేశ్వరరావు, డీసీఈబీ సెక్రెటరీ దేవా అనిత, ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రతినిధి కోలా సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి - సీఐ శ్రీనివాస్



**గొల్లప్రోలు, (మనసులో మాట )ఏప్రిల్ 11:** రాబోయే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిఠాపురం సీఐ శ్రీనివాస్ సూచించారు. శనివారం గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన గొల్లప్రోలు పరిధిలోని కొడవలి, చెందుర్తి, వన్నెపూడి గ్రామాలను సందర్శించారు. అక్కడి అంబేద్కర్ విగ్రహాలను పరిశీలించిన అనంతరం స్థానికులతో మాట్లాడారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, నిబంధనలు పాటిస్తూ వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు. గొల్లప్రోలు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కొమ్మ కొమ్మకు కాయలు - చూసేవారికి హాయిలు !

**యు. కొత్తపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 11 :** స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పనస చెట్టు చెట్టు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ చెట్టుకు కొమ్మల నిండా ఆకులు కనిపించవు కానీ, మొదలు నుండి చివర వరకు నిండుగా కాయలే దర్శనమిస్తున్నాయి. సాధారణంగా ఏ చెట్టుకైనా ఆకులు దట్టంగా ఉండి కాయలు కాస్తాయి. కానీ, ఈ చెట్టుకు మాత్రం ఆకులు కన్నా కాయలే ఎక్కువ వేలాడుతుండడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు ఈ వింత చెట్టును ఆసక్తిగా చూస్తున్నారు.




# యానాంలో గెలుపు పై ఎవరి ధీమా వారిదే

## - ఖచ్చితంగా గెలుస్తా అంటున్న మల్లాడి - మల్లాడికి రిటైర్మెంట్ తప్పదంటున్న గొల్లపల్లి
## - పెరిగిన ఓట్ల శాతంతో ధీమాగా నేతలు - ఎక్కడ చూసినా అదే చర్చ...

**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 11:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు తమదంటే తమదని ప్రధాన అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అధికార ఎన్డీఏ కూటమి తరపున ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లాడి కృష్ణారావు, ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పోటీ చేశారు. అదేవిధంగా టీవీకే పార్టీ తరపున తోటరాజు, మరో పదిమంది స్వతంత్ర అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో అత్యధికంగా 93.35 శాతం మేర పోలింగ్ నమోదయింది. పెరిగిన ఓట్ల శాతం తమ విజయానికి దోహదపడుతుందని ప్రధాన అభ్యర్థులు గొల్లపల్లి, మల్లాడి ధీమా వ్యక్తం చేస్తున్నారు. మే 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ జరగనుంది.








**నా పరిపాలనను తిరిగి కోరుకుంటున్నారు... మల్లాడి**

యానాం ప్రజలు తన పరిపాలనను తిరిగి కోరుకుంటున్నారని అందువల్లే ఎంతో ప్రేమ అభిమానాలతో తనకు ఓట్లు వేశారని ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని ఎన్డీఏ పార్టీ అభ్యర్థి మల్లాడి కృష్ణారావు తెలిపారు. గత ఐదేళ్ళలో గొల్లపల్లి ఏమి చేయకపోవడంతోనే ప్రజలు తనను కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో పోలింగ్ రోజున ప్రతి బూత్ ను ఐదుసార్లు సందర్శిస్తానని ఈసారి ఆరుసార్లు సందర్శించినట్టు తెలిపారు. ప్రజల నాడిని బట్టి తన గెలుపు తెలుస్తుందని, ఆరవసారి తనను ఎమ్మెల్యేగా యానం ప్రజలు గెలిపిస్తున్నారని జోస్యం చెప్పారు.

**మల్లాడికి ఇక రిటైర్మెంట్ - గొల్లపల్లి**

ఈ ఎన్నికల ఫలితాల అనంతరం మల్లాడికి రిటైర్మెంట్ తప్పదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. ఎన్నికలలో ప్రజలు చాలా ఉత్సాహంగా ఓటు వేశారని, నియంత పాలనను అంతముందించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారని అన్నారు. ఓటింగ్ సరళిని బట్టి ఎన్నికల్లో తన గెలుపు ఖాయం అయిందని, ఇక మల్లాడి విశ్రాంతి తీసుకోవచ్చు అన్నారు. ప్రజలను అనేక విధాలుగా ప్రలోభ పెట్టారని, రిగ్గింగ్ చేసేందుకు కూడా ప్రయత్నించారని ఆరోపించారు. రాజకీయం కోసం తనను తన కుటుంబ సభ్యులను వేధించారని, చివరకు ఆయన కుటుంబ సభ్యులపై కూడా ప్రమాణాలు చేసి మాట తప్పారని విమర్శించారు. అయినప్పటికీ ప్రజలు నీతి, నిజాయితీతో కూడిన పాలన, యువ నాయకత్వంపై నమ్మకంతో తనకు మద్దతు తెలిపారన్నారు. మల్లాడి తాను చేసిన సవాల్ మేరకు గుండు చేయించుకుని, పేరు మార్చుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే 30 ఏళ్ల సీనియారిటీని గెలిపిస్తారా, యువ నాయకత్వానికి జై కొడతారా అన్నది తెలియాలంటే మే 4 వరకు ఆగాల్సిందే.

# జిల్లాలో జలధారజలహారతి కు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 11 : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో జల ధార – జల హారతి – సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమ అమలుపై డ్వామా, ఇరిగేషన్, డ్రైన్స్, ఫారెస్ట్, గ్రౌండ్ వాటర్, ఆర్డబ్ల్యూఎస్, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ, ఉపరితల జలవనరులను పెంపొందించేందుకు అవసరమైన పనులను గుర్తించి, వాటిని 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పొందుపరచాలన్నారు. కాలువల, చెరువుల పూడికతీత పనులు, ఇరిగేషన్ ట్యాంకుల పునర్నిర్మాణ వంటి పనులను ఈనెల 15వ తేదీ లోపుగా గుర్తించి గ్రామపంచాయతీల తీర్మానాలు తీసుకొని ఎంపీడీవోలు పరిపాలన ఆమోదం తీసుకోవాలన్నారు. అటవీ అధికారులు లంక, తీరప్రాంత గ్రామాలలో మడ అడవులు పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన పనులు నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేసి డాక్యుమెంటేషన్ పూర్తిచేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ద్వారా పీడీ డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, ఇరిగేషన్, ఉద్యాన, అటవీ, ఆర్డబ్ల్యూఎస్, ఎన్ఆర్ఈజీఎస్, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సమానత్వం కోసం పాటు పడిన మహనీయుడు పూలే

**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రియల్ 11..** సమాజంలో సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం పాటు పడి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రామచంద్రపురం నియోజకవర్గ సమన్వకర్త పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శనివారం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యా విస్తరణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు ఆయన చేసిన సేవలు అమూల్యం అన్నారు. సమాజంలో సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మాజీ కౌన్సిలర్ కేతా శ్రీను, పార్టీ పట్టణ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు సత్తిశంకర్‌రెడ్డి, మందపల్లి చిట్టిబాబు, మట్టా బాబులు, గీసాల గోపీ, దార్ల శ్రీను పాల్గొన్నారు.



**పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో...** స్థానిక పురపాలక కార్యాలయం మహాత్మ జ్యోతి రావు విగ్రహానికి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, కృత్తివెంటి పేర్రాజు పంతులు జాతీయ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చోళ్లంగి లక్ష్మి శ్రీనివాస్, తదితరుల ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మురళీ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆధునిక యుగంలో పూలే నా గురువులు అని పేర్కొన్న డా. బి.ఆర్. అంబేద్కర్, పూలే ఆశయాల గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశారన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన కోసం పూలే చూపిన మార్గం నేటికీ మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ నాయకులు ప్రసన్న, ప్రియదర్శిని, లక్ష్మీ దుర్గా, అవినాష్,నవీన్ , చైతన్య, విష్ణు మూర్తి, భాను సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్న ను దర్శించిన పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి దంపతులు

**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం కర్నూలు జిల్లా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, కుటుంబ సభ్యులు స్వామి ని దర్శించుకున్నారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ మర్యాదలు స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు వేద ఆశీర్వచనం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## ఇర్రిపాక శివకేశవల ఆలయంలో గ్రామ సేవా కార్యక్రమం నిర్వహణ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 11..** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న ఆలయంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శివ కేశవుల ఆలయంలో గ్రామ సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామం అంతా స్వామి వారు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో మంగళ వాయిద్యాలతో పల్లకిలో గ్రామమంత ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణిమ్మ హాజరై ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ప్రజలందరూ స్వామివారికి స్వయం పాకాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

## అబ్బాస్ హుస్సేన్ కుటుంబానికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ...



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 11..** మండపేట కు చెందిన అబ్బాస్ హుస్సేన్ ఇటీవల మృతి చెందగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులు ను పరామర్శించారు. అబ్బాస్ కుమారులు షా హస్తే హుస్సేన్ హాసన్ అగా, అబ్బాస్ సోదరులు రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ ను ఆయన పరామర్శించారు. మండపేట పట్టణం15వ వార్డులో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఇటీవల మరణించిన కింతాడ కృష్ణమూర్తికుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో కాశిన కాశీ విశ్వనాథం, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్, కొవ్వాడ అప్పన్నబాబు, గున్నా శ్రీను, తదితర్లు ఉన్నారు.

# కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఈ శ్రమ్ కార్డులతో కార్మికులకు ప్రయోజనం - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రియల్ 11..** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలోని పలు వస్త్ర, ఇతర దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులతో మంత్రి సుభాష్ ముచ్చటించారు. ఈశ్రమ్ కార్డులు రిజిస్ట్రేషన్ కు సంబంధించి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ శ్రం కార్డులు కలిగి ఉన్నారా లేదా అనే విషయాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది కార్మికులకు మంత్రి సుభాష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్లైన్ చేసి చూపించారు. ఈశ్రమ్ కార్డులు లేని వారంతా తగిన ఆధారాలు చూపించి వెంటనే రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు. రాష్ట్రంలో,రామచంద్రపురం ప్రాంతంలోను పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్, ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ దన్ పథకాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. మంత్రి సుభాష్ వెంట రామచంద్రపురం లేబర్ ఆఫీసర్ పి మనోజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రి ష్మంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పక్కన టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం, పుష్కర గట్టు మట్టి అక్రమ తరలింపు ఆపివేయాలి

### - మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు





**కిర్లంపూడి (మనసులో మాట) ఏప్రిల్ 11..** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామం శివారులో పోలవరం, పుష్కర గట్టు మట్టిని కొంతమంది అక్రమార్కులు అక్రమంగా జెసిబిలు తవ్వి ట్రాక్టర్ల పై రాత్రి, పగలు తేడా లేకుండా గ్రామాల గూండా మట్టిని తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. లేఔట్ లకు మట్టి తరలించడానికి కాంట్రాక్టులు కుదుర్చుకుని ,మట్టిని తవ్వి ఆ వాహనాల రవాణా ద్వారా రోడ్లను గుల్ల చేస్తున్నారు. దీనిపై కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు మీడియాతో మాట్లాడుతూ కనీసం డ్రైవింగ్ లైసెన్సులు లేని యువకులు ట్రాక్టర్ల పై నంబర్ లేని వాహనాలతో గ్రామాల్లో ఆ జాగ్రత్తగా నడపడం వలన పిల్లలు, యువకులు, వృద్ధులకు పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఒక ట్రాక్టర్ మట్టి తరలించడం వల్ల ఆ మట్టి ఖరీదు 1500 నుండి 2000 వరకు అమ్మకాలు సాగిస్తున్నారని అన్నారు . ప్రతిరోజు కిర్లంపూడి తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు పునాదుల ఫిల్లింగుల పేరుతో పదుల సంఖ్యలో మట్టి ట్రాక్టర్లు తిరుగుతున్నాయని తెలిపారు. ఇదే కాకుండా పోలవరం మట్టిని జెసిబి లతో కాళీ చేసేందుకు పక్క మడి రైతు దగ్గర నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులైనా స్థానిక పంచాయతీ, రెవెన్యూ ,మైనింగ్, పోలీస్ అధికారులు సమన్వయంతో కలిసి ఈ అక్రమార్కులు భరతం పట్టాలని రాజబాబు తెలిపారు . దీనివల్ల పోలవరం, పుష్కర మట్టి తరలిపోకుండా కాపాడిన వారిని అవుదామని, అదేవిధంగా ఆ గొట్టులు ఉండటం వల్ల భవిష్యత్తులో ఎటువంటి వరదలో సంభవించిన గ్రామాల ముంచేత్తకుండా ఉండేందుకు అధికారులు మట్టిని వేశారని అదేమి పట్టకుండా గ్రామస్తులు అక్రమంగా మట్టి తరలింపు చేసే వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి అడ్డుకోవాలని గ్రామస్తులకు తెలిపారు.



# ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది - ఎమ్మెల్యే వేగుళ్ళ

### - ద్వారపూడి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఆరంభం



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 11..** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ఆయన ప్రారంభించారు. అనంతరం ధాన్యం లోడుకు జెండా ఊపి ధాన్యం కొనుగోలు ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన రైస్ స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల కోసం కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం శ్రమిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా ఒక్కో రైతుకు రూ20,000 ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఉచిత పంటల బీమా – రైతు బీమా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రీమియంమొత్తం ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం ప్రమాద బీమా ఇస్తున్నామని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు విధానం మెరుగు చేశామన్నారు. కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే డబ్బు ఖాతాలో జమ చేసే లక్ష్యం గా పనిచేస్తున్నామనీ చెప్పారు. రబీ 2026 సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 1,917 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఆలమూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ ఏ డి ఏ సి హెచ్ కెవి చౌదరి ,సివిల్ సప్లైస్ డీఎం గణేష్ కుమార్, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ యరగతపు బాబ్జి,సొసైటీ అధ్యక్షుడు సలాది సుబ్రమణ్యం , జనసేన నాయకులు చింతా దొరబాబు, ద్వారపూడి టిడిపి అధ్యక్షులు సత్తి సత్యనారాయణ,ఏం ఏ ఓ బి రవి, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ , మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతారావు,అడబాల బుల్లెబ్బు , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.